ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 11 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 280 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక ..



3లో..

# కలెక్టర్లూ.. మారండి!

కలెక్టర్లూ.. మారండి!
- కొందరు క్షేత్ర స్థాయికి వెళ్లడంలేదు..
- ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారు
- ఇష్టం లేకుంటే చెప్పండి.. వేరేచోటకు పోస్టింగ్
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఈ నెల 26 నుంచి 4 ప్రతిష్ఠాత్మక పథకాలు
- 24 లోగా గ్రామ సభలను నిర్వహించాలి
- అర్హులందరికీ 'రైతు భరోసా' సొమ్ము ఇవ్వండి
- భూమిలేని కూలీలకు 'ఆత్మీయ భరోసా'
- గతంలోని అర్హతలతోనే కొత్త రేషన్ కార్డులు
- ముందుగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- 26 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడి

**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్)** : జిల్లాల కలెక్టర్ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లడంలేదని, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయాలనుకుంటున్నారని తప్పుబట్టారు. ఇది మంచి పద్ధతి కాదని, వారు మారాలని, ఇక నుంచైనా క్షేత్రస్థాయికి వెళ్లాలని సూచించారు. ఐఏఎస్ అధికారి జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం ఓ మధురానుభూతి అని చెప్పారు. "ఒకవేళ ఎవరికైనా కలెక్టర్‌గా పనిచేయడం ఇష్టం లేకపోతే చెప్పండి.. వేరేచోట పోస్టింగ్ ఇస్తా" అని అన్నారు.

మిగతా 2లో..





# తెల్లారిన బతుకులు

- ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సు
- సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- మంచు కురుస్తుండగా అతివేగంగా వచ్చిన బస్సు
- ఐదుగురు వలస కూలీల మృత్యువాత... మృతుల్లో దంపతులు
- 10 మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం
- మృతులంతా ఒడిశా రాష్ట్రానికి చెందిన వారే



**చివ్వెంల, జనవరి 10 (అక్షరం న్యూస్)** తెల్లవారుజామున మంచు కురుస్తూ నిర్మానుష్యంగా ఉన్న జాతీయ రహదారి ఒక్కసారిగా రక్తసిక్తమైంది. టైరు పేలి రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు కూలీలు అక్కడికక్కడే మృతిచెందగా, 10మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో భార్యాభర్తలు, ఓ మహిళ, వృద్ధుడు, డ్రైవర్ ఉన్నారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. శుక్రవారం తెల్లవారుజామున సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని ఐలాపురం గ్రామ స్టేజీ సమీపంలో ఖమ్మం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ఐ వల్లపు మహేశ్వర్ తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లాకు చెందిన 32మంది హైదరాబాద్‌లో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు.

# ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి

## కీలక విషయాలు వెల్లడి..

**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్)** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు లో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణ కొనసాగుతోంది. ఇవాళ (శుక్రవారం) దాదాపు 6 గంటలుగా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను పరిశీలించిన ఏసీబీ అధికారులు వాటిని బీఎన్ఎల్ రెడ్డి ముందు ఉంచి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు రూ.55 కోట్లు రిలీజ్ చేయడంలో బీఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. ఈ మేరకు నేడు విచారణ చేపట్టింది.

జబర్దస్త్ కామిడీ షో లా కేటీఆర్ తీరు

మిగతా 2లో..






# పోలీసులకు గుడ్ న్యూస్

## సంక్రాంతి కానుకగా ప్రమోషన్లు..!

**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం 1989 మరియు 1990 బ్యాచ్‌లో ఎంపికైన కానిస్టేబుళ్లకు గుడ్ న్యూస్ చెప్పింది. సంక్రాంతి కానుకగా వారికి గుడ్ న్యూస్ అందించింది. ఆ బ్యాచ్‌లో కానిస్టేబుళ్లగా ఎంపికైన వారు ప్రస్తుతం ఏఎస్సైలుగా పని చేస్తున్నారు. అలా మొత్తం 187 మంది హైదరాబాద్ రీజియన్‌లో ఏఎస్సైలుగా పని చేస్తున్నారు. వారందరికీ ఎస్సైలుగా పదోన్నత్తులు కల్పించాలని రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదేశించారు. డీజీపీ ఆదేశాలకు మేరకు ప్రమోషన్లు ఇస్తూ మల్టీ జోన్ - 2 ఐజీపీ సత్యనారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఆ 187 మంది ఏఎస్సైలు తాజాగా ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేశారు. ట్రైనింగ్ పూర్తయిన వెంటనే వారికి పదోన్నత్తులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో..




# హైకోర్టులో హరీశ్‌రావు

## క్వాష్ పిటిషన్





**హైదరాబాద్, జనవరి 10 (అక్షరం న్యూస్)** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు క్వాష్ పిటిషన్‌పై ఇవాళ(శుక్రవారం) హైకోర్టులో విచారణ జరగనుంది. పంజాగుట్ట పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని హరీష్ రావు పిటిషన్ దాఖలు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేశారని చక్రాధర్ గౌడ్ ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఇప్పటికే హైకోర్టులో పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. హరీష్ రావును అరెస్ట్ చేయొద్దని గతంలో హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అదుపులోకి తీసుకొని విచారించాలని పోలీసుల కౌంటర్ దాఖలు చేశారు.

# ఆటో మొబైల్ రంగంపై

## ప్రత్యేక దృష్టి

### సీఎం రేవంత్ రెడ్డి

2లో..



# మొదలైంది సంక్రాంతి సందడి

చౌటుప్పల్ పట్టణంలో విజయవాడ వైపు వాహనాల రద్దీ



# కలెక్టర్లూ.. మారండి!

సచివాలయంలో ముఖ్యమంత్రి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేశారు. "గతంలో ఉమ్మడి జిల్లాలుగా ఉన్నప్పుడు ఒక జిల్లాకు వెళ్లాలన్నా, ఏదైనా తండాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లి రావాలన్నా కనీసం రెండు రోజుల సమయం పట్టేది. ఇప్పుడు ఆ సమస్య లేదు.. ఏ జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లి రావాలన్నా రెండు, మూడు గంటల్లో తిరిగి వచ్చే అవకాశాలున్నాయి. కలెక్టర్లు అందరూ జిల్లాల్లో పర్యటనలు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకుని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలి" అని సీఎం రేవంత్ అన్నారు. మహిళా ఐఏఎసలతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను సందర్శించాలని, అక్కడే రాత్రి బస చేసి.. విద్యార్థుల అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. వారి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని, వారి పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అవుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. ఇటీవల కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశారంటూ అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

26 నుంచి ఆ నాలుగు పథకాలు..

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయినందున.. ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యం ఉందని సీఎం రేవంత్ అన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి నాలుగు ప్రతిష్ఠాత్మకమైన పథకాలను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. కలెక్టర్లు ఈ నెల 15లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన సన్నాహకాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని అన్నారు. ఈ నెల 26 తర్వాత తాను జిల్లాలో పర్యటిస్తానన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. ఈ నెల 26న ప్రారంభించనున్న నాలుగు పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభలను నిర్వహించాలని అన్నారు. ఈ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామ సభల్లోనే వెల్లడించాలన్నారు.

అలాంటి పొరపాటు జరగొద్దు..

గతంలో రైతుబంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని సీఎం రేవంత్ అన్నారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాలని అన్నారు. ప్రతి జిల్లాకు, మండలానికి ఓ నోడల్ అధికారిని నియమించాలని, అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సొమ్మును చెల్లించాలని, వ్యవసాయానికి అక్కరకురాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలని అన్నారు.

రియల్ ఎస్టేట్ భూములు, లే-అవుట్ భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లే-అవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్‌లతో పాటు అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి వీటిని ధ్రువీకరించుకుని, వీటిని గ్రామ సభలో ప్రచురించాలని చెప్పారు. రైతులు ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావొద్దని, పంట వేసినా.. వేయకున్నా.. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికీ రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.

20 రోజులు ఉపాధి పనులు చేస్తేనే..

భూమి లేని నిరుపేద, ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం రేవంత్ చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఇక కొత్త రేషన్ కార్డులను.. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే జారీ చేస్తామన్నారు. ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 'వన్ రేషన్-వన్ స్టేట్' విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు.

ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇళ్లకు అరు?లైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు. సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి కీలక విషయాలు వెల్లడి..

అయితే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేసినట్లు విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు.
నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

# హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్

హరీష్ రావు క్వాష్ పిటిషన్ కొట్టివేయాలని పోలీసులు హైకోర్టును కోరారు. ఇవాళ మరోసారి హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది.
మధ్యంతర ఉత్తర్వులు..
కాగా.. ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న హరీశ్‌రావును అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలంటూ పంజాగుట్ట పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. హరీశ్‌కు వ్యతిరేకంగా తమ దగ్గర ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, దర్యాప్తు ప్రారంభ దశలోనే ఉందని.. ఈ దశలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే దర్యాప్తునకు ఇబ్బందులు ఎదురవుతాయని పోలీసులు హైకోర్టుకు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై జీ. చక్రధర్‌గౌడ్ పోటీ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో తాను పలు సేవా కార్యక్రమాలు చేశానని హరీశ్‌రావు తనపై కక్షగట్టి క్రిమినల్ కేసుల్లో ఇరికించారని, తన ఫోన్ ట్యాపింగ్ చేయించారని చక్రధర్‌గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. హరీశ్‌రావును అరెస్ట్ చేయొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి

నవభారత్, హైదరాబాద్, జనవరి 10

సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. కాలుష్యకారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# మొదలైంది సంక్రాంతి సందడి

నవభారత్, హైదరాబాద్, జనవరి 10

ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. రేపటి నుంచి పాఠశాలలకు సెలవులు ఉండటంతో విద్యార్థులు ఇంటిముఖం పట్టారు. దీంతో అటు బస్టాండ్లలో, హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఉమ్మడి జిల్లాకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి చెందిన వారు స్వస్థలాలకు చేరుతుండటంతో జాతీయ రహదారులపై రద్దీ మొదలైంది.

జాతీయ రహదారులపై రద్దీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద మొదలయ్యే హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి(65) నల్లగొండ జిల్లా మీదుగా సూర్యాపేట జిల్లా లోని కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ముగుస్తుంది. సుమారు 151 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారి గుండానే ఉమ్మడి జిల్లాకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి చెందిన వారూ ప్రయాణిస్తుండటంతో రద్దీ మొదలైంది. శుక్రవారం ఉదయం అంతంత మాత్రంగా ఉన్న వాహనాల రాక, సాయంత్రానికి ఊపందుకుంది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద రోజు వారీగా 35వేల వాహనాల వరకు రాకపోకలు సాగిస్తుండగా శుక్రవారం అదనంగా 8000 వాహనాలు అదనంగా రాకపోకలు సాగించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద సాధారణ రోజుల్లో 12వేల నుంచి 13వేల వహనాలు ప్రయాణిస్తుండగా శుక్రవారం ఇరువైపులా 18వేల వాహనాల వాహనాలు వెళ్లాయి. ట్రాఫిక్ నిలిచిపోకుండా నార్కట్‌పల్లిఅద్దంకి హైవేపై మాడ్గులపల్లి వద్ద పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు
పాఠశాలలకు పండుగ సెలవులు ఉండటంతో శుక్రవారం పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి వైభవనాన్ని ప్రతిబింబించేలా రంగ వల్లుల పోటీలు, పతంగుల ఎగిరివేత, గంగిరెద్దుల విన్యాసాలు, పిండివంటలు, చిన్నారులకు భోగిపండ్లు, ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు ఆనందంగా గడిపారు. విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు పండుగను తలపించాయి.
బస్టాండ్లలో సందడి

స్వగ్రామాలకు చేరుతున్న విద్యార్థులు, ప్రజలతో బస్టాండ్లు కిక్కిరిసాయి. ముఖ్యంగా భువనగిరి పట్టణంతో పాటు నల్లగొండ, సూర్యాపేట బస్టాండ్లలో సందడి కనిపించింది. బస్సుల్లో సీట్ల కోసం పోటీపడ్డారు. ప్రతీ బస్సు ప్రయాణికులతో నిండుగా వెళ్లింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు బస్టాండ్లలో రద్దీ కనిపించింది. తొందరగా ఇంటికి వెళ్లే ఉత్సాహంతో బస్సు ఎక్కేందుకు కుస్తీలు పడ్డారు.

# ఇదే మా ప్లాన్..

## సీఎం రేవంత్ ఇంట్రస్టింగ్ కామెంట్స్

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని వివరించారు. ఇవాళ(శుక్రవారం) జాతీయ కౌన్సిల్ సమావేశం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జాతీయ కౌన్సిల్ సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించడం సంతోషమని చెప్పారు.

తెలంగాణ ఏర్పడి దశాబ్దం గడుస్తోందని..రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి తమకో కల ఉందని.. అదే తెలంగాణ రైజింగ్ అని ఉద్ఘాటించారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోందని అన్నారు. వరదలు లేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనుకుంటున్నామని చెప్పారు. మూసీ పునరుజ్జీవనంతో 55 కిలోమీటర్ల వరకు తాగునీటితో ప్రవహించేలా చేయనున్నామని చెప్పారు. 2050 సంవత్సరానికి అవసరమయ్యే తాగునీటి అవసరాలకు కావాల్సిన కార్యాచరణను ఇప్పటి నుంచే ప్రారంభించామని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రణాళికల దశలో ఉందని తెలిపారు. 360 కి.మీ పొడవు రీజినల్ రింగ్ రోడ్‌ను నిర్మిస్తున్నామని.. దాని చుట్టూ రీజినల్ రింగ్ రైల్వేను ప్లాన్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

%ూ==, ===%లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నామని ప్రకటించారు. %ూ==, ===% మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందని చెప్పారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీలు, సోలార్ వంటి పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. స్కిల్స్, ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించామని అన్నారు. అవుటర్ రింగ్ రోడ్ బయట ఉన్న గ్రామీణ తెలంగాణలో వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగుల వంటి పైన దృష్టి పెడతామని చెప్పారు. తెలంగాణకు తీరప్రాంతం లేదు. అందుకే ఇక్కడ డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఏపీలోని బందర్ ఓడరేవుతో అనుసంధానం చేస్తూ ప్రత్యేక రహదారితో పాటు రైల్వే కనెక్షన్ ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలని , మార్కెట్లు స్వేచ్ఛగా పనిచేయాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమతో కలిసి రావాలని కోరారు. కలిసి రండి అద్భుతాలు సృష్టిద్దామని పిలుపునిచ్చారు. భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అత్యున్నత వ్యాపార సౌలభ్యాన్ని తాను మీకు అందిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

# తెల్లారిన బతుకులు

పనులు ముగియడంతో రెండు నెలల క్రితం వారు సొంత రాష్ట్రానికి వెళ్లారు. హైదరాబాద్‌లోని కోఠి, జీడిమెట్ల ప్రాంతాల్లో పనులు ప్రారంభం కావడంతో భవన నిర్మాణ పనులు చేయడానికి తిరిగి గురువారం ఉదయం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఓ ట్రావెల్ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు.
మంచు కురిసె... అతివేగం...
మొత్తం 800కిలోమీటర్ల ప్రయాణం కాగా 12గంటల్లో హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. బస్సు నడిపేందుకు ఇద్దరు డ్రైవర్లు ఉన్నారు. ఒడిశా నుంచి ఛత్తీస్‌ఘడ్ వరకు ఒక డ్రైవర్ వాహనం నడపగా, ఛత్తీస్‌ఘడ్ నుంచి సునిల్ గోర్ధ వాహనం నడుపుతున్నాడు. మరో రెండున్నర గంటల్లో హైదరాబాద్ చేరుకోవల్సి ఉండగా, బస్సు ఖమ్మం జిల్లా దాటి సూర్యాపేట జిల్లాకు చేరుకుంది. చివ్వెంల మండల పరిధిలోని ఐలాపురం గ్రామ స్టేజీ వద్ద జాతీయ రహదారి పక్కన ఓ ఇసుక లారీ టైర్ పేలటంతో పక్కన నిలిపి ఉంచాడు. అదే సమయంలో మంచు కురుస్తుండటంతో, 10 నిమిషాల అనంతరం అదే దారిలో వచ్చిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్ వెనుకనుంచి లారీని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందగా, వెనుకగా ఉన్న సీట్లలో కూర్చున్న ప్రయాణికులు చెల్లాచెదురయ్యారు. ఈ ప్రమాదంలో ఒడిశా రాష్ట్రం కోరాపుట్‌కు చెందిన దంపతులు రూపు హరిజన్(51), సూల హరిజన్(46), సునమణి హరిజన్(61), ప్రత్యుష్ ప్రభాత్ హరిజన్(17), నబరంగపూర్ జిల్లాకు చెందిన లహరికన్ని గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ సునిల్ గోర్ధ(37) మృతిచెందారు. మరో 10మందికి గాయాలుకాగా, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ోడ్డు ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బస్సులో ఇరుక్కున్న ఐదుగురి మృతదేహాలను బయటికి తీయించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. బస్సులో ఉన్న 17మంది ప్రయాణికులు మృతదేహాలను, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించే సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ ప్రమాదంతో అక్కడ గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సూర్యాపేట డీఎస్పీ రవి ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. రెండు వాహనాలను ప్రొక్లెయినర్ల సహాయంతో పక్కకు తొలగించారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల సంబంధీకుడు తల్వాడ లాభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వల్లపు మహేశ్వర్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.
డ్రైవర్ల నిర్లక్ష్యమే కారణమా?
ట్రావెల్ బస్సు-లారీని ఢీకొన్న ప్రమాదంలో రెండు వాహన డ్రైవర్ల నిర్లక్ష్యం ఉందని అధికారులు భావిస్తున్నారు. టైరు పేలడంతో లారీని రోడ్డు పక్కకు నిలిపే సమయంలో లారీ డ్రైవర్ ఎలాంటి జాగ్రత్తలు పాటించలేదని తెలుస్తోంది. దీంతో చలికాలం కావడం, మంచు కురుస్తుండటం, బస్సు డ్రైవర్ అతివేగంగా రావడంతోనే ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.
క్షతగాత్రులు వీరే..
మంజీ బోజ్‌నాధ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన రెండో బస్సు డ్రైవర్ లవాంగ్ దినేష్, రూప్‌దర్ బంజారాలతో పాటు మరో ఏడుగురు కూలీలకు గాయాలయ్యాయి. వారిలో ఇద్ద కూలీల పరిస్థితి విషమంగా ఉంది.
గంటకు పైగా ట్రాఫిక్ జామ్
ఖమ్మం- హైదరాబాద్ రహదారిపై తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం కారణంగా సుమారు గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సూర్యాపేట డీఎస్పీ రవి ఆధ్వర్యంలో సీఐ రాజశేఖర్, ఎస్ఐలు వల్లపు మహేశ్వర్, బాలునాయక్ సంఘటనా స్థలానికి సిబ్బందితో చేరుకుని క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాలను ఎక్సవేటర్ సహాయంతో రోడ్డు పక్కకు జరిపి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.
డివైడర్‌పై కాలు... భయభ్రాంతులకు గురైన స్థానికులు
రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తికి ఓ కాలు విరిగి పక్కకు పడిపోయింది. దానిని గమనించని పోలీసులు మృతదేహాలను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పడిపోయిన కాలును ఓ లారీ డ్రైవర్ పోలీస్ సిబ్బందికి చెప్పకుండా జాతీయ రహదారి డివైడర్ మధ్యలో వేశాడు. స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ కాలును ఒక కవర్‌లో పెట్టి జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతుని పట్ల కనికరం లేకుండా శరీర భాగాన్ని కనబడకుండా డివైడర్‌లో వేయడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేశారు.
ఇంటికి వస్తూ అనంతలోకాలకు..
నాగారం, కొడకండ్ల జనవరి 10 : జనగామ జిల్లాలో గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న(45), పేరాల లక్ష్మి(35) అక్కడికక్కడ మృతి చెందగా పేరాల ఉషయ్య, లావణ్య, ఉప్పలమ్మ, ముత్యాలు, వంగూరి నరసమ్మలకు తీవ్రగాయాలయ్యాయి. పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడ వెండిలో పేరాల వెంకన్న చిన్నకొడ ు కు కొడుకు డోలా రోహణ ఫంక్షన్ గురువారం జరిగింది. ఈటూరుకు చెందిన బంధువులు ఈ వేడుకలకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో తుఫాన్ వాహనం ఎక్కారు. డ్రైవర్ ప్యాసింజర్లను ఎక్కించుకున్నాడు. తిరుమలగిరి వైపు వెళ్తున్న తుఫాన్ వాహనం అర్ధరాత్రి సుమారు 11.40గంటల సమయంలో కొడకండ్ల మండలంలోని మైదంచెరువుతండా సమీపంలో ఇనుప రేకుల లోడ్‌తో ఉన్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఊటూరుకు చెందిన పేరాల వెం కన్న(45), అతడి తమ్ముడి భార్య పేరాల లక్ష్మి(35) ఘటనా స్థలంలోనే మృతిచె ందారు. పేరాల ఉషయ్య, లావణ్య, ఉప్పలమ్మ, ముత్యాలు, వంగూరి నరసమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మిగతావారు క్షేమంగా ఉన్నట్లు సమా చారం. కాగా, ప్రమాదం జరిగిన సమయంలో తుఫాన్ వాహనంలో 12మంది ఉన్నట్టు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించారు. వెంకన్న కుమారుడు పేరాల రాజు ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి కేటీఆర్.. విషయం ఇదే..

సిద్దిపేట: ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇవాళ (శుక్రవారం) సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కేటీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రితోపాటు బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, బాల్క సుమన్, పాడి కౌశిక్ రెడ్డి సైతం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిన్న (గురువారం) జరిగిన ఏసీబీ విచారణకు సంబంధించిన పలు అంశాలను కేసీఆర్ దృష్టికి కేటీఆర్ తీసుకువచ్చారు. ఏసీబీ విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలను పూసగుచ్చినట్లు వివరించారు.
అలాగే ఈనెల 16న ఈడీ విచారణకు హాజరుకావాల్సి ఉందని పార్టీ అధినేతకు కేటీఆర్ తెలిపారు. దీంతో ఈనెల 16న ఈడీ విచారణను ఎలా ఎదుర్కొవాలనే అంశంపై కేటీఆర్‌కు ఆయన దిశానిర్దేశం చేశారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు, కేసులతోపాటు పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా నేతలకు కేసీఆర్ సూచనలు చేశారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక ..

## వైరా వాణి వివేకానంద విద్యాలయం లో బొమ్మలకొలువు వేడుకలు



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 10 (అక్షరంన్యూస్)**

వైరా స్థానిక వాణి వివేకానంద విద్యాలయం శుక్రవారం. బొమ్మలకొలువు వేడుకలు చాలా ఘనంగా జరిగాయి ..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వాణి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అంతా కలిసి రకరకాల బొమ్మలన్నీ ఒక దగ్గరకి చేర్చి వాటిని తొమిది మెట్లపై అలంకరిస్తారు .అలాగే పాఠశాల ఆవరణలో అంతా మామిడి తోరణాలు ఆర్టి ఆకులతోనూ చిన్నచిన్న లైటింగ్ తోను అలంకరించటం జరిగినది పాఠశాలలోని సంక్రాంతి పండగ వాతావరణం ముందుగానే కల్పించేట్టు జరిగినది. ఈ సందర్భంగా శ్రీమతి వాణి మాట్లాడుతూ...నిజమైన తెలుగు పండగ దుర్గాదేవి రాక్షసిని విజయానికి గుర్తుగా ఈ పండగ జరుపుకుంటారు. దీన్ని అలంకరణ 9 మెట్లు వారి కళా దృష్టి ఆకర్షణ సోమత సౌకర్యాలను బట్టి వాళ్లు ఈ మెట్లపై రకరకాల బొమ్మలను అమర్చారు. ఈ మెట్లపై దేవుని బొమ్మలు ఉంచారు. అమ్మవారి బొమ్మలు కూడా ఉంచే ఈ చోటని సత్యం గణనీయం ప్రత్యేకంగా నిలుస్తారు. అని అన్నారు.ఈ కార్యక్రమంలోని పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు కన్వీనర్ జింజుపల్లి జనార్ధన్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కట్టకింద తిమ్మప్ప స్వామి ను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు





**జోగులాంబ గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి10/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో శుక్రవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తనూర్ గ్రామం నందు శ్రీశ్రీశ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి వారిని మరియు కట్ట కింద తిమ్మప్ప స్వామివార్లను దర్శించుకున్న అల్లంపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు విజయుడు ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం దర్శించుకున్న తర్వాత స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

అయన మాట్లాడుతూ అయిజ మండల కేంద్రంలో పట్టణంలో ఉత్తనూర్ గ్రామంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను గుడి కమిటీ వారు ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా స్వాములవారిని దర్శించుకునేందుకు పలు సౌకర్యాలను కల్పించారని, కాబట్టి భక్తాదులు పిల్ల పాపలతో కుటుంబ సభ్యులతో సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకోవడం వల్ల మీ పిల్లలు కుటుంబ సభ్యులతో సహా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. పెట్టుబడిదారులకు వ్యాపార రంగంలో వ్యవసాయ రంగంలో రైతులకు లాభాలు చేకూర్చాలని ఆ దేవుడిని కోరుతున్నాను. శుక్రవారం స్వాములవారిని దర్శించుకోవడం నా అదృష్టమని ఆయన అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు,ఐజ మండల మాజీ సర్పంచ్లు, మాజీ ఉపసర్పంచులు,వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలి




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 10:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీజేపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ మోహ్సిన్ ముఖ్తబకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాలని, అలాగే రూ.2 లక్షలకు పైగా పంట రుణాలు ఉన్న రైతులకు సైతం రుణమా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తోట మహేష్, కావటి ముత్యాలు, మంద రాములు, ఉడుత రంజిత్, కరుణాకర్ పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వారదర్శనం సందర్బంగా భద్రాచలంలో పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 10 (అక్షరంన్యూస్)**

వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం (ముక్కోటి) సందర్బంగా శుక్రవారం తెల్లవారు జామున భద్రాచలంలో జరిగిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఉత్తరద్వార దర్శనంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ ఎం.ఎల్.సి బాలసాని లక్ష్మినారాయణ, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ లతో పాటు కొత్వాల పాల్గొన్నారు. భద్రాచలం రామాలయంలో పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, భక్తులు పాల్గొన్నారు.



20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన..
కొత్తగూడెంలోని పలు ప్రాంతాలలో పర్యటన ..
బృందం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు ...
విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు..
మారనున్న జిల్లా రూపురేఖలు ..
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి, 10 (అక్షరంన్యూస్)**

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తద్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక

జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా
చొరవ చూపాలని కోరారు.

20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు.
ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి



కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు...

విమానాశ్రయం ఏర్పాటు కోసం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారి సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేందుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని

## జగ్జత్ సింగ్ కు మద్దతుగా సిపిఎం ప్రదర్శన...

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరంన్యూస్)

రైతులు పండించిన పంటలకు చట్టబద్దమైన గిట్టుబాటు ధరలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ పంజాబ్ సరిహద్దులో ఖనేరీలో 47 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా శుక్రవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సుందరయ్య భవన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రపంచ బ్యాంకు విధానాలు, మరియు కార్పోరేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలు ఫలితంగా భారత్ దేశం వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందటం లేదు అని విమర్శించారు. అంబానీ కోసం, ఆదానీ కోసం బడా ప్రపంచ పారిశ్రామికవేత్తలు కోసం మోడీ 24 గంటలు పని చేస్తున్నారు అని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కాపాడటానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని, ఈ దేశంలో రైతులు ఆత్మహత్య చేసుకోనే విధంగా మోడీ విధానాలు వున్నాయి అని ఆరోపించారు . మూడు రైతు చట్టాలను కార్పొరేట్ సంస్థలు కోసం తెచ్చారని ఇవి అమలు అయితే రైతులు ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బ తిని దేశం దివాలా తీయడం ఖాయం అని ఆరోపించారు. దేశంలో వున్న రైతులు బాగుపడాలని నిరవధిక దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్




సింగ్ కు ఏమైనా జరిగితే మోడీ భాద్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా పాల్వంచలో పలు దేవాలయాల్లో పూజల్లో పాల్గొన్న.. రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల దంపతులు



**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ జనవరి 10 (అక్షరంన్యూస్)**

వైకుంఠ ఏకాదశి ( ముక్కోటి ) సందర్భంగా శుక్రవారం పాల్వంచలో పలు దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, బొల్లేరు గూడెంలోని రామాలయంలో, పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, జరిగిన ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పూజారి కాందల సింహాద్రి ఆనంద కుమారాచార్యులు, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, ముత్యాల రమణమూర్తి, కిలారి సుజాత, పాశం నాసరయ్య, గాంధీ, చంద్రశేఖర్, బ్యాంకు చారి, సముద్రాల వెంకటేశ్వర్లు, కేశబోయిన కోటేశ్వరరావు, అంజయ్య, బాడిశ శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల కన్వీనర్ గా వెంగళ శ్రీనివాస్ నియామకం



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి 10 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ గా వెంగళ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. సాధించుకున్న తెలంగాణలో ఆనాటి అసలైన ఉద్యమకారులు కనుమరుగైపోయారని ఉద్యమకారులను పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని 250 గజాల స్థలాన్ని కేటాయిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం, ఉద్యమకారులకు 250 గజాలు స్థలం తో పాటుగా, అర్హులకు 25 వేల పెన్షన్ ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులందరు ఒక్కతాటిపైకి వచ్చి వారి హక్కుల్ని సాధించేదాక పోరాటం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. నా నియమాకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాసరావుకు, జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్యకు, టియుఎఫ్ రాష్ట్ర కళాకారుల సంఘం కన్వీనర్ ఎల్లే పోశెట్టికి కృతజ్ఞతలు తెలిపారు.

## కోమల్ల ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరంన్యూస్ )జనవరి 10:**

సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు మండలంలోని కోమల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో సంక్రాంతి పండుగకు సంబంధించిన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చిన్నారులు ముగ్గులు వేసి అందరిని ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సుందర్, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, సురేష్, మాదవి, అన్నపూర్ణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయానికి చేరిన తెలంగాణ ఉద్యమకారుడి శబరిమలై సైకిల్ యాత్ర



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 10(అక్షరం న్యూస్)**

అయ్యప్ప సైకిల్ యాత్రలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు టి యు ఎఫ్ ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస్ పటేల్ తను అయ్యప్ప మాల ధరించి 41 రోజు అయ్యప్ప దీక్షలో భాగంగా అయ్యప్ప దర్శనానికి సైకిల్ యాత్ర వెళుతున్న దారుణంలో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి చేరుకున్నారు అయ్యప్ప స్వామికి ఓదెల మండలం తెలంగాణ ఉద్యమకారులు స్వామిని సాధారణంగా ఆలయానికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆ స్వామి దయవల్ల తెలంగాణ ఉద్యమకారులందరినీ గుర్తించి న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు అయ్యప్ప స్వామిశబరిమల యాత్ర బయలుదేరి వెళ్లారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టు ఫోరం స్టేట్ కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ , వర్కాల నరసింహారెడ్డి, చింతకుంట వెంకటరెడ్డి వైస్ ప్రెసిడెంట్ పెద్దపెల్లి జిల్లా , వేల్పుల సదాశివ్ గట్టు,సమ్మయ్య ,చింతం కుమారస్వామి, నిదురు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత...

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 10 (అక్షరంన్యూస్)**

వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ -1ఫీడర్ లో మరమ్మతుల కారణంగా లీల సుందరయ్య నగర్, మధు కాన్వెంట్, కాలేజీ, బ్రాహ్మణ పల్లి, బోడేపూడి కాలనీ, మధిర రోడ్,వాసవి సినిమా హాల్ మరియు ఎంపీడీవో ఆఫీస్ పరిసర ప్రాంతంలోఉదయం 8.30నుండి 11.30 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి సుందర్ కుమార్ తెలిపారు. కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

## బిజెపి అధ్యక్షులుగా కారెంగుల శ్రీనివాస్ మరోసారి నియామకం



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 10(అక్షరం న్యూస్)**

ఓదెల మండల బిజెపి అధ్యక్షులుగా కారెంగుల శ్రీనివాస్ ని మరోసారి నియమించినట్లు జిల్లా ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ రావు ప్రకటించారు ఈ సందర్భంగా నూతన మండల బిజెపి అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ నామీద విశ్వాసంతో పార్టీ నా మీద నమ్మకంతో మళ్లీ నాకు మండల పార్టీ అధ్యక్షుడు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలుపుతూ పార్టీ ఆదేశాలు అనుసరిస్తూ ప్రతీ కార్యకర్తను కలుపుకొని పోతానని అన్నారు కార్యకర్తలకు ఎప్పటికీ అండగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఒక సైనికుడు లాగా పోరాడుతానని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను ఎప్పటికప్పుడు ప్రజలకు తీసుకువెళ్లి చైతన్యం పరుస్తానని నూతన అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ అన్నారు

# గ్రంథాలయాలు జ్ఞానానికి, సృజనాత్మకతకు కేంద్రాలుగా మారాలి



**గ్రంథాలయాల చారిత్రిక విలువలను కాపాడడం నా ప్రథమ కర్తవ్యం రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్: డా.రియాజ్**

**'రేడియన్స్ సంపాదకురాలు, జే.ఐ.హెచ్ కేంద్ర సభ్యురాలు, అవేర్ ట్రస్ట్ సభ్యురాలు డా.అయేషా సుల్తానా...రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ డా.రియాజ్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ**

'హైద్రాబాద్/జనవరి.10/అక్షరం న్యూస్

131 ఏళ్ల తెలంగాణ లో కేంద్ర, రాష్ట్ర గ్రంథాలయం భవితవ్యానికి నూతన జీవం పోయాలని కృషి చేస్తున్న డా. రియాజ్ ఈ ఇంటర్వ్యూ తన ఆలోచనలు, లక్ష్యాలు, సవాళ్లను పంచుకున్నారు. పుస్తక ప్రేమికుడు, చరిత్రవేత్త, విద్యావేత్తగా గుర్తింపు పొందిన ఆయన, 2024 జూలైలో గ్రంథాలయాల చైర్మన్‌గా నియమితులయ్యారు.

**గ్రంథాలయాల పునరుద్ధరణలో మీ ప్రయాణం ఎలా ఉంది...?**

డా. రియాజ్: నా పుస్తకాల మీద ప్రేమ బడి రోజుల నుంచే మొదలైంది. అలెక్స్ హేలీ రచించిన రూట్స్ నాకు చరిత్ర పట్ల గౌరవాన్ని కలిగించింది. ఆ తర్వాత గ్రంథాలయ శాస్త్రం చదవడం, తత్వశాస్త్రంలో స్వర్ణ పతకం పొందడం నా ప్రయాణంలో ముఖ్య ఘట్టాలు. చైర్మన్‌గా నా లక్ష్యం గ్రంథాలయాలను పునరుద్ధరించి, పాత జ్ఞానాన్ని నూతన ఆధునికతతో కలిపి ప్రజలకు అందించడం. ఈ ఆరు నెలలు నాకు కొత్త ఆశలను ఇచ్చాయి.

**గ్రంథాలయ పరంపరను కాపాడుతూ ఆధునికతను స్వీకరించాలంటే దాని పై మీ అభిప్రాయం ఏమిటి...?**

డా. రియాజ్: గ్రంథాలయాల చారిత్రక విలువలను కాపాడడం నా ప్రథమ కర్తవ్యం. ఇందుకోసం అరుదైన పాత పుస్తకాలను డిజిటైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచుతున్నాం. అయితే.. పుస్తకాలతో ఉన్న ఆత్మీయ అనుభూతి ఎప్పటికీ మారదు. సాంప్రదాయానికి గౌరవం ఇస్తూనే, డిజిటల్ సాంకేతికతను అనుసరించడంలో నా దృష్టి సమతౌల్యం ఉంటుంది. పుస్తక పుటాలలో రచయితకు పాఠకుడికి ఉన్న సంబంధం ఎప్పటికీ ఉంటుంది.

**గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలను పాఠకులకు చేరువ ఎలా చేస్తున్నారు....?**

డా. రియాజ్: మేడక్ జిల్లాలో 28 చిన్న గ్రంథాలయాలను స్థాపించాము విరాళాలతో, ఎన్జీఓల మద్దతుతో ఇది సాధ్యమైంది. గజ్వేల్‌లో టీవైఆర్ ఫౌండేషన్ సహాయంతో 12 ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలతో పాటు అవసరమైన సదుపాయాలు అందించాం. ఈ మోడల్‌ను అన్ని జిల్లాల్లో విస్తరించాలనేది నా లక్ష్యం.

**తరాల మధ్య పుస్తకాలపై మమకారాన్ని పెంచాలంటే మీ ప్రణాళిక ఏమిటి....?**

డా. రియాజ్: గ్రంథాలయాలను క్రియాశీల, ఆకర్షణీయ ప్రదేశాలుగా మార్చాలి. కథల చెప్పడం, రచనా శిబిరాలు, సాహిత్య ఉత్సవాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నవంబర్ నెలలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాము. పుస్తకాలను కేవలం నేర్చుకునే సాధనాలుగా కాకుండా, ఊహాశక్తి, ఆనందానికి తలుపులు తెరచే మార్గంగా చూపించాలి.

**గ్రంథాలయాల పునరుద్ధరణలో ఎదురవుతున్న సవాళ్లపై మీ అభిప్రాయం?**

డా. రియాజ్: పాతదైన మౌలిక సదుపాయాలు, పరిమిత నిధులు, పాఠకుల సంఖ్య తగ్గడం వంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించడానికి, అఫ్జల్‌గంజ్ గ్రంథాలయాన్ని ఆధునికీకరించడంతో పాటు ఉస్మానియా శైలిని కాపాడుతున్నాం. ప్రైవేటు సంస్థలతో, ఎన్జీఓలతో భాగస్వామ్యం చేసి నిధులను సమకూర్చుకుంటున్నాం. పుస్తకాల సేకరణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాం.

**విశ్లేషణలో ఆధ్యాత్మికత, భౌతికతను సమతుల్యం చేయడంపై మీ అభిప్రాయం....?**

డా. రియాజ్: ఆధ్యాత్మికత మతంపై ఆధారపడి ఉండగా, భౌతికత శాస్త్రం ఆధారంగా ఉంటుంది. ఈ రెండిటి మధ్య సమతుల్యత అవసరం. గ్రంథాలయాలు ఈ రెండు అంశాలను కలిపి ఉంచే స్థలంగా ఉండాలి. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని కాపాడుతూ, ఆధునిక ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇచ్చే ప్రదేశాలుగా వాటిని తీర్చిదిద్దడమే నా లక్ష్యం.

**మీ నాయకత్వంలో గ్రంథాలయాల భవిష్యత్తు ఎలా ఉంటుందనుకుంటున్నారు?**

డా. రియాజ్: అవి జ్ఞానానికి, సృజనాత్మకతకు కేంద్రాలుగా మారాలని నా ఆకాంక్ష....సాంప్రదాయాన్ని కాపాడుతూ, టెక్నాలజీని స్వీకరించి, కమ్యూనిటీతో అనుసంధానం చేసే ప్రదేశాలుగా మారాలని ఆశిస్తున్నాను. డా. రియాజ్ నేతృత్వంలో తెలంగాణ గ్రంథాలయాలు పునరుద్ధరణకు దిశా నిర్దేశం చేస్తూ జ్ఞానానికి కొత్త విశిష్టమైన అందిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి అయేషా సుల్తానా ఆమె రచించిన పుస్తకాలను డా. రియాజ్‌కు అందించడం జరిగింది. , మహిలల్లో ముఖ్యంగా ఇంగ్లీష్ రచయితలు మరింత ముందుకు రావాలని డా.రియజ్ అభిప్రాయపడ్డారు. సమాజానికి అయేషా రచనలు గొప్ప స్ఫూర్తిని, ప్రేరణ ఇస్తాయని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి




**హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 10(అక్షరం న్యూస్ )**

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా వాహనాలను నడపాలని హుస్నాబాద్ ఏసిపి సతీష్ సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ రోడ్డు భద్రత మాసం సందర్భంగా లోకల్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ఏసీపీ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ కుమార్ మాట్లాడుతూ గడిచిన ఒక్క సంవత్సరంలోనే జరిగిన రోడ్డు ప్రమాదాలలో 1,70,000 మంది వరకు మరణించగా మరో 4,30,000 మందికి పైగా గాయాల పాలయ్యారని అన్నారు.వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా నడపాలని రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కాకూడదన్నారు. ఏమరపాటుగా చేసి తప్పిదం వల్ల జరిగే ప్రమాదాలతో ప్రమాదం బారిన పడిన వ్యక్తుల కుటుంబాలు ఇబ్బందుల పాలు కావల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, అది మన కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సుల జారీ విషయంలో ఉన్న సమస్యను మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి దానితోపాటు మిగతా సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై మహేష్ మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ సెక్రెటరీగా ఓడేటి చంద్రశేఖర్ నియామకం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:**

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలానికి చెందిన ఓడేటి చంద్రశేఖర్ ను జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి ) సెకరెటరీగా ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య శుక్రవారం ఏకగ్రీవంగా నియమించారు. పెద్దపెల్లి జిల్లాలో జరుగుతున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమయస్ఫూర్తితో ముందుండి నడిపిస్తున్నందుకు నియమించడం జరిగిందని వారు తెలిపారు. ఓడేటి చంద్రశేఖర్ తెలుపుతూ తనపై నమ్మకంతో తన నియమాకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి పదవి నీ దుర్వినియోగం చేయకుండా సమస్యల పై పోరాటం చేస్తూ పెద్దపల్లి జిల్లా లో ఎన్ హెచ్ ఆర్ సి నీ మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను అని తెలిపారు..

## పోలీసుల సేవపై ప్రజల్లో ఉన్న అభిప్రాయ సేకరణ కోసం "క్యూఆర్ కోడ్"

**క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయాలి :ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ జనవరి.10/అక్షరం న్యూస్

పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు మరియు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల ఎస్పీలతో గురువారం జరిగిన సమావేశంలో రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపిఎస్ క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు. బాధితుల తమ సమస్యలను తెలుపుకునేందుకు, పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు, ఫిర్యాదులు మొదలు పాస్‌పోర్ట్ వేరిఫికేషన్, ఈ -చలాన్, ఎఫ్ఐఆర్ మరియు ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు ఈ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని, ఈ పోస్టర్లు జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్,డిఎస్పీ కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలియజేసారు. అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోని పోలీసు వారి పనితీరుపై వారి సలహాలు,.సూచనలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయమూర్తి : జి.భానుమతి**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.10/ అక్షరం న్యూస్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం పాల్వంచలోని మూడు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం, షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. షెడ్యూల్ కులాల బాలురు వసతి గృహం, పాల్వంచలో ఆహారపు మెనూను సరిగా పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీలో పాల్గొన్నారు.

## చిరకాల వాంఛ నెరవేర్చిన పాలకులకు ధన్యవాదాలు



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 10.**

ఎన్నో ఏళ్లుగా ఇప్పుడా, ఎప్పుడా అని ఎదురుచూసిన చిరకాలవంచ నెరవేర్చిన ముఖ్యమంత్రికి, ప్రజా ప్రతినిధులకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేసముద్రం మండలానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ చిత్రపటాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు లు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజల, విద్యార్థుల చిరకాల వాంఛ నెరవేర్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ల కు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక కళాశాల ఏర్పాటు వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, డిసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ వసంత రావు,దామరకొండ ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ భనోత్ వెంకన్న, భూలోక రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎండీ తజొద్దీన్, రామచంద్రు,కటం రామ్ రెడ్డి,కనుకూల రాంబాబు,కుమార్,శ్రీనివాస్,శేఖర్ రెడ్డి,హరి కృష్ణ, అరున్ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిఎస్ కే లో ఖాళీగా పోస్టులకు నియామకాలు పూర్తి



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.10/ అక్షరం న్యూస్**

జిల్లా వైద్యారోగ్య శాఖ నందు శుక్రవారం ఆర్బిఎస్ కే లో ఖాళీగా ఉన్న మూడు పోస్టులకు మెరిట్ లిస్ట్ ఆధారంగా నిర్వహించిన నియామక ఇంటర్వ్యూ కు ఇద్దరే హాజరయ్యారు . ఇందులో ఇద్దరు ఫార్మాసిస్టులగా ఎంపికవగా, మూడు ఏఎన్ఎం పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూ లో ముగ్గురు హాజరవడం జరిగిండి. వీరికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ చేతుల మీదగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి బాలాజీ నాయక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు కే.సుదర్శన్ సూపర్డెంట్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్, రతన్ రాజ్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లోనూ రాణించాలి

**శ్రీపాద రాష్ట్ర చైర్మన్ దుద్దిల్ల శీను బాబు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:**

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు అన్నారు. శుక్రవారంరామగిరి మండలంలో సెంటినారి కాలనీ లోని రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి శ్రీపాద రావు స్మారకార్థం మంథని డివిజన్ స్థాయి టికెట్ టోర్నమెంట్ పోటీలను అర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు తో కలిసి శ్రీను బాబు ప్రారంభించారు.

ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారి ఉద్దేశించి ఆయన మాట్లాడారు యువత చదువుతోపాటు క్రీడ ల్లోనూ రాణించాలని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీలను విజయవంతం చేయాలన్నారు. క్రీడలకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ ఎంపీపీ ఆర్ ఎల్ దేవక్క కొమురయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, మంథని డివిజన్ యూత్ నాయకులు బర్ల శ్రీనివాస్, కాటం సత్యం, ముస్త్యాల శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, ఐఎన్టియుసి ఆర్జి-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఎస్ ఓటు జిఎం గుంజపడుగు రఘుపతి,ఎల్లే రామ్మూర్తి, ఎస్ డి అన్వర్, తులసి రామ్, అట్టె తిరుపతి రెడ్డి, వేగోల శ్రీనివాస్ గౌడ్, చిందం మహేష్ , మైదం బుచ్చయ్య, కండె పోషం, మట్ట రాజ్ కుమార్, సందెల కుమారస్వామి, బండారి సదానందం, సట్ల రాజ్ కుమార్,, ఉడుత శంకర్, పొన్నం తిరుపతి గౌడ్, కుంట చక్రి, వనం రామచంద్రరావు, కమాన్పూర్ మండల అధ్యక్షులు వైనాల రాజు, దాసరి శివ , రాధికా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య, మోత్కూరి అవినాష్ గౌడ్, లాయర్ నాగరాజు, ఆరెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదికి పది సాధించి గురువుల పేరు నిలబెట్టాలి...

### మహబూబాబాద్ నైస్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి.




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 10.**
పది పరీక్షల్లో పదికి పది గ్రేడ్ సాధించి గురువుల పేర్లు నిలబెట్టాలని మహబూబాబాద్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జెడ్పి ఎస్ ఎస్ బాలికల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ని లయన్స్ క్లబ్ వారు అందజేశారు. అనంతరం మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ మెటీరియల్ ని ఉపయోగించుకుని అత్యుత్తమ ర్యాంక్ లతో 10/10 గ్రేడ్ సాధించి స్కూల్ కీ గురువులకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రామసహాయం వెంకట్ రెడ్డి,లయన్స్ క్లబ్ కార్యదర్శి చాడ అశోక్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి ,భవిరిశెట్టి రాజేశ్వర రావు, స్కూల్ హెడ్ మాస్టర్ ఆరుద్ర వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు గిరిజ, శ్రీవాణి హాజరయ్యారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ తహసిల్దార్‌కు వినతి పత్ర



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 10 అక్షరం న్యూస్:**
ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ మండల తాసిల్దార్ యండి వకీల్ కి మండలంలోని పలువురు గ్రామస్తులు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో తెలియజేస్తూ సర్వేనెంబర్ 597 కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పాండవుల గుట్ట ప్రభుత్వ భూమిని కొందరు అక్రమించుకుంటున్నారని మట్టి తీసిన తర్వాత చదునుగా ఏర్పడుతున్న భూమిని ఆక్రమించుకొని అమ్ముకుంటున్నారని ఎవరు భూమిని ఆక్రమించుకోకూడదని బోర్డు ఏర్పాటు చేసిన గాని ఎదేచ్ఛగా టిప్పర్లతో మట్టిని తరలించుకుపోతున్నారని కావున ఊరి ప్రభుత్వ భూమిని కాపాడవలసిందని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి రామచందర్ చందర్, సుధాటి కర్ణాకర్ రావు , నిదానపురం దేవయ్య, జి చంద్రశేఖర్, ఏ రాజ్ కుమార్, కె మొగిలి, ఎం కుమార్, కే కిరణ్ పాల్గొన్నారు.

## వెన్నంపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్థు సంక్రాంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 10 అక్షరం న్యూస్:**
మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల నిర్వహించిన ముగ్గుల పోటిలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ , ప్రోత్సాహక బహుమతులుగా స్టీల్ సామాగ్రిని అందజేశారు భోగి మంటలు,విద్యార్తులకు భోగి పండ్లు,హరిదాసు వేశం విద్యార్తులు,గాలి పటాలు ఎగురవేయించడం,విద్యార్థుల నృత్యాలు చేయడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్,ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు మల్లిఖార్జున్,సుహాసిని,పల్లవి,సుమలత,మరియు విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 10 అక్షరం న్యూస్:**
కాల్వ శ్రీరాంపూర్ మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ని బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మరోసారి మండల అధ్యక్షునిగా ఎన్నికైనం దున చిలువేరు సంపత్ కుమార్ ని సన్మానించి స్వీట్ల పంపిణీ చేసి బిజెపి కార్యకర్తలు కష్టపడ్డ వారిని గుర్తించడం బిజెపి పార్టీ లోనే సాధ్యమని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పూరెల్ల దిలీప్ తోట శ్రీధర్ పోగుల శ్రీనివాస్ పిల్లలమర్రి రాములు చిర్లంచ తిరుపతి సముద్రాల శ్రీనివాస్ కొత్తగట్టు నాగరాజు దాసరి కృష్ణ ముష్కి కుమార్ ముస్కు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 10 అక్షరం న్యూస్**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో అలాగే సహచర శాసనసభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తెలంగాణ ప్రజలందరికీ మరియు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీమహావిష్ణువు కృపతో ధనుర్మాస ఏకాదశి సందర్భాన్ని జరుపుకుంటున్న భక్తులందరికీ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ కాలనీలో ఇండ్లు నిర్మించుకున్న వారికి

# ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకి సిపిఎం వినతి పత్రం



**జ్యోతి నగర్ జనవరి 10. పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఇందిరమ్మ కాలనీలో ఇల్లు నిర్మచుకున్న పేద ప్రజలకు పట్టాలి ఇప్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసింది. 2023 మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం చేపట్టిన ఇళ్ల స్థలాల పోరాటంలో భాగంగా ఎన్టిపిసి ఇందిరమ్మ కాలనీ సమీపంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని అనేక మార్లు గత ప్రజా ప్రతినిధులకు రెవెన్యూ అధికారులకు , అర్హులకు అర్హులకుఇండ్ల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, 2,024 అక్టోబర్ లో ఇండ్లు నిర్మించుకున్నారు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం నిర్మించుకున్న అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఇండ్లు నిర్మించుకోవడానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ గారికి సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రైతు పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ అర్హులైన అర్హులైన ప్రతి ఒక్కరికి అందరికీ తప్పకుండా పట్టాలు ఇస్తామ నీ హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎమ్ రామా చారి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి కుమారస్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఎన్. బిక్షపతి, భగత్ సింగ్ కాలనీ, కమిటి సభ్యులు ముత్తునూరి సంపత్, నరసింహ చారి, జి.తిరుపతి, వి గీతాంజలి, సిహెచ్ పుష్ప, స్వప్న,శ్రీనివాస్ ,మార్త సంపత్,పోచాం, లింగయ్య,మంజుల, రజిత,సంధ్య హ లీమబేగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం-ఎమ్మెల్యే అడ్లూరి రైతు పక్షపాతి - కాంగ్రెస్ నాయకులు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్ :-**
రైతులను మోసం చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ఎమ్మెల్యే అడ్లూరి రైతుల పక్షపాతి అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సారెస్పీ నుండి జోన్1 , జోన్ 2 లు గా నీళ్లను ప్రభుత్వం రైతులకు విడుదల చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఎస్ ఆర్ ఎస్ పి నుండి నీళ్లను విడుదల చేస్తున్న ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని అన్నారు. రైతులను మోసం చేయడంలో గత ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తక్షణమే స్పందించి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా రైతులకు నీళ్లను విడుదల చేయడం ఎంతో హర్షనియంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, గూడ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి ,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గండ్ర శ్రీకాంత్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, సింగటి వెంకటస్వామి , కుస లక్ష్మణ్ , నల్ల తిరుపతి , రాపాక రాయకోటయ్య , ఎనగందుల నరేష్ , వెలగందుల సంతోష్, మేడి మల్లేశం, ఇంజూపూరి రాకేష్ , కోదురుపాక సాయి, దాసరి రాజశేఖర్ , రఘువరన్, పోలు అనిల్, సంజీవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గేమ్ చేంజర్ సినిమా విడుదల

### సందర్భంగా అభిమానుల కేక్ కటింగ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**
శుక్రవారం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ చిత్రం రిలీజ్ సందర్భంగా రామగుండం రామ్ చరణ్ యువత జనరల్ సెక్రటరీ అఖిల్ చెర్రీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. గోదావరిఖని స్థానిక శ్రీనివాస థియేటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రమేష్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం జిల్లా మరియు కార్పొరేషన్ అధ్యక్షులు మారుతి, అడప సాయి కిరణ్, వెంకటేష్, నగేష్, అభి, కృష్ణ, తదితరులు పాల్గొని రామ్ చరణ్ చిత్ర పటానికి పాలాభిషేకం మరియు పుల మాల వేసి అభిమానాన్ని చాటుకున్నారు.

# వేదవ్యాస పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 10 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలోని వేద వ్యాస హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ఆవరణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు అనంతరం చిన్నారులకు భోగి పళ్ళు పోసి మాతృమూర్తులు ఆశీర్వదించారు. పరమాన్నం వండి పిల్లలకు ప్రసాదంగా అందించారు. భోగి మంటలు వేసి చిన్నారులు ఆనందంగా పాడుతూ ఆడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మన సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలకు కచ్చితంగా తెలియాలని అలా తెలిపే విషయంలో వేద వ్యాస హై స్కూల్ ముందుంటుందని ,ఇలాంటి కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు దానితోపాటు, సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని పిల్లలకు వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి పోచంపల్లి శ్యామల, ద్వితీయ బహుమతి బెజ్జాల రాణి తోపాటు పోటీలో పాల్గొన్న దాదాపు 80 మంది మహిళలకు పాఠశాల తరఫున డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపల్ కోటసదయ్య కరస్పాండెంట్ చింతల దేవమని దారుల చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలు తమ చేతుల మీదుగా వారి పిల్లలకు మరియు ఇతరులకు భోగి పళ్ళు పోసే అవకాశాన్ని ఇచ్చినందుకు వారు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లావణ్య, అర్చన శ్వేత శ్రీకాంత్ కావ్య శ్రీలేఖ జోష్ణ దేవి శ్రావణి కావ్య లక్ష్మి రాజేశ్వరి అశోక్ క్రాంతి బద్రి వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.



## ఎల్‌ఆర్‌ఎస్ పరిష్కారానికి మార్చి 31 ఆఖరి తేదీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( ఎల్ ఆర్ ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31 , 2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో 2020 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభాగాల్లో సంప్రదించి నిర్ణీత రుసుం , అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి స్థలాలను క్రమబద్దీ కరించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్ లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుం గా చెల్లిస్తే సరిపోతుంది. అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుంది.కాబట్టి రామగుండం , పెద్దపల్లి , సుల్తానాబాద్ , మంథని మునిసిపాలిటీలలో ఇదివరకు ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామనీ అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) తెలిపారు.

## రోబోటిక్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**
కరీంనగర్ లోని చింతకుంట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ లక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థులుకు రోబోటిక్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు.సోహమ్ అకాడమీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ సహకారంతో ఐ సి టి ట్రైనర్ రాజ్ కుమార్ రోబోటిక్ వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో 8,9,తరగతి 150 మంది విద్యార్థులు 21 రకాల రోబోటిక్ ప్రయోగాలు చేశారు.వర్క్‌షాప్‌ను ఉద్దేశించి ఐ సి టి ట్రైనర్ మాట్లాడుతూ ల్యాబొరేటరీలో విద్యా ర్థులు వర్క్‌షాప్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లో విజ్ఞాన సముపార్జనతో పాటు వినియోగం, విశ్లేషణ, అనువర్తన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చనన్నారు.అనంతరం ఈ రోబోటిక్స్ వర్క్ షాపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు సర్టిఫికేట్ లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# రెండు పంటలకు సాగునీరు అందించాలి

**- పదేళ్లలో ఒక్క ఎకరం ఎండకుండా సాగునీరు ఇచ్చినం**
**- గుండారం రిజర్వాయర్‌లోకి ఇప్పటి వరకు నీళ్లు రాలే**
**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్ :**
రైతులు సాగు చేసే పంటలకు సాగు నీరు అందించే నీటి విధానంపై మంథని ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్‌ను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ గుండారం రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఎనిమది ఫీట్ల మేర మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. రిజర్వాయర్‌లో 12ఫీట్లు ఉండే కింది ప్రాంతాలకు నీళ్లు విడుదల చేయడంతో పాటు మత్స్యసంపదను కాపాడుకోవడం ఏండ్లుగా ఆనవాయితీగా వస్తోందన్నారు. అయితే జనవరి పదో తారీఖు వచ్చినా ఇప్పటి వరకు శ్రీరాంసాగర్ నీళ్లు రాలేదని, అసలునీళ్లు వస్తయా రావా అనే మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గత ఏడాది సైతం గుండారం రిజర్వాయర్ ద్వారా నీళ్లు వస్తాయనే నమ్మకంతో పంటలు సాగు చేస్తే నీళ్లు లేక పంటలన్నీ ఎండిపోయయని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సాగునీటి విషయంలో ఇప్పటి వరకు మంత్రి స్పందించలేదని, ఏమీ మాట్లాడటం లేదన్నారు.కనీసం కలెక్టర్ ద్వారానైనా ప్రకటన చేయించలేదన్నారు. రెండురోజుల క్రితం ఎస్సారెస్పీఈఈ సాగునీటి విషయంపై మీటింగ్ పెట్టినట్లు పత్రికల్లో చూశానని, కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంపై ఈఈని కలిస్తే రెవెల్లి వరకు నీళ్లు వచ్చాయని, రేపు సాయంత్రం వరకు నీళ్లు వస్తాయని చెప్పినట్లు ఆయన తెలిపారు.కానీ కేవలం 400నీళ్లు వస్తే అవి ఇక్కడి వరకు అందవని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం శ్రీరాంసాగర్, ఎస్సారెస్పీల ద్వారా గుండారం రిజర్వాయర్‌లోకి నీటిని అందించి రెండు పంటలు సాగు చేసుకునే విధంగా నీళ్లు అందించామని తెలిపారు. ఈనాడు మంత్రి మాత్రం సాగునీటి విషయంలో మాట్లాడటం లేదని, మా మాటలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో 80శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఎస్సీ ఎస్టీ బీసీల ఆకలి తీర్చాలనే ఆలోచనతోనే ప్రజాజీవితంలోకి వచ్చామని, ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేసి దగ్గరయ్యమని, ఈనాడు ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని అన్నారు. మంత్రిగా ముఖ్యమంత్రితో పొగిడించుకుంటున్న మంత్రి ఇక్కడి రైతుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు, రైతులు ఓట్లు వేసి గెలిపిస్తేనే కదా ఈనాడు ముఖ్యమంత్రి పక్కన కూర్చుండి పొగిడించుకుంటున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైన మంత్రి స్పందించి ఎంత ఆయకట్టుకు



నీళ్లు ఇస్తరో...ఎక్కడి వరకు నీళ్లు ఇస్తరో మత్స్య సంపదను ఎలా కాపాడుతారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి రైతు రెండు పంటలు సాగు చేసుకునే విధంగా సాగునీరు అందించాలని అన్నారు. రైతులకు ఏదో మేలు చేశామని గొప్పలు చెప్పుకోకుండా సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈసారి వానాకాలంలో సైతం పంట దిగుబడి తగ్గిందని, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఫలితం కూడా లేదని, బోనస్ కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. యాసంగి సీజన్‌లో సాగునీటి విషయంపై వెంటనే స్పష్టత ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## నేడు.ఉభయ జిల్లాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పర్యటన...

**రాష్ట్ర మంత్రి తుమ్మలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరంన్యూస్)**



ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
జిల్లాల్లో శనివారం పర్యటించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. తొలుత ఉదయం 10గంటలకు దమ్మపేట మండలం కట్కూర్ లో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు పూసుకుంట గ్రామంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కు హాజరవుతారు. ఆ తర్వాత.. గ్రామస్తులు, ఆయిల్ ఫామ్ రైతులతో సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3గంటలకు రఘునాథపాలెం మండలం మంచుకొండ లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం
4 గంటల నుంచి ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయం లో అందుబాటులో ఉంటారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులను, శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## గ్రామంలో ప్రతి ఒక్కరూ గంజాయి మరియు మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి' ఎస్ఐ రమేష్



**ఓదెల / పెద్దపల్లి జనవరి 10 (అక్షరం న్యూస్)**
పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల బాయమ్మపల్లి గ్రామంలో గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జీవితంలోకి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ఉండాలని సీసీ కెమెరాలు యొక్క ప్రాధాన్యతను మరియు రోడ్డు ప్రమాదాల జరగకుండా చూడాలని గ్రామంలో దొంగతనాల నివారణకై మరియు మత్తుపదార్థాల నిర్మూలన జరగాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని అన్నారు అలాగే సైబర్ నేరాల గురించి, డైల్ 100 ప్రాముఖ్యత గురించి షీ టీం పనిచేస్తుందని ఎస్సై రమేష్ గ్రామస్తులు తెలిపారు ఎవరైనా మత్తు పదార్థంలో అమ్మిన కొన్న చట్టపరమైన కేసులు తీసుకోవడమే కాకుండా వారిపై కేసులు కూడా పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు

## బి.జె.పి.జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బొల్లె సునీల్



**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 10/అక్షరం న్యూస్:-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులుగా వెంకటాపురం మండలానికి చెందిన బొల్లె సునీల్ ఎంపికయ్యారు.గురువారం కొత్తగూడెంలో జరిగిన భా.జ.పా.సమావేశంలో జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ ప్రకటించారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రణాళిక బద్ధంగా పని చేసి పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.జిల్లాలో భా.జ.పా.అభివృద్ధికి పాటుప డతానన్నారు. అత్యధిక స్థానాల్లో గ్రామపంచాయతీలు కైవసం చేసుకునే విధంగా పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకొని పని చేస్తానని అన్నారు.పార్టీ అభివృ ద్ధికి సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర,జిల్లా, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియ జేశారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా రామెల్ల రాజ శేఖర్.



**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 10/అక్షరం న్యూస్:-**
భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులుగా రామెల్ల రాజశేఖర్ ఎన్నికయ్యారు. గురువారం కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర,జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశంలో జిల్లా పార్టీ అధ్య క్షులు రంగా కిరణ్ ప్రకటించారు.ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ..మండలంలో పార్టీని బలో పేతం చేయడానికి చిత్తశుద్ధితో పని చేస్తానని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గ్రామపంచాయతీ కైవసం చేసుకుంటామని అన్నారు.మండల అధ్యక్షు లుగా నియమించిన రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ బుక్కులపంపిణీ





**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 10:**
రఘునాథపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆల్ ఇన్ వన్ బుక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కందుల అనిల్, కర్మికొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, కూరెళ్లి పెద్ద ఉపేందర్, మర్కాల యాదిరెడ్డి, శంకర్ రెడ్డి, లక్ష్మణ్, ఇమ్మడిశెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి10/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న గురుకులలో 5 వ తరగతి మరియు 6వ తరగతి నుంచి 9వ తరగతి మిగిలిన సీట్ల కు ప్రవేశ పరీక్ష ను నిర్వహిస్తున్నాం అని విటిజిసిఈటి కన్వీనర్ శ్రీమతి అలుగు వర్షిణి ఐఏఎస్ ఒక ప్రకటన విడుదల చేశారు. కావున తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల గద్వాల్ ప్రిన్సిపాల్ కాశపొగు రాజు ఆదేశాల మేరకు మన అయిజ పట్టణం మరియు మండలంలో అర్హత గల పిల్లల తల్లితండ్రులు తమ పిల్లలను అప్లికేషన్ ను ఫిబ్రవరి ఒకటవ తేదీ లోపు గురుకుల వెబ్ సైట్ లో ఆన్లైన్ దరఖాస్తు చేయగలరు అని గద్వాల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గ్రంథపాలకుడు వి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ ఫిబ్రవరి 23న ఉంటుంది,ఎంపిక అయినా విద్యార్థులకి నాణ్యమైన ఉచితం విద్య, భోజన వసతి,దుస్తులు మరియు ఆంగ్ల విద్య అందిస్తామని అయన అన్నారు.

## ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మండల పరిధిలోని జిల్లా పరిషత్ జ్యోతి నగర్ ఉన్నత పాఠశాల లో ఇండియ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి ఆసక్తి కి అనుగుణంగా కెరీర్ ను ఎంచుకునేందుకు సైకో మెట్రిక్ ఆక్టివిటీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులుకు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బాట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయరాజు అంజన్ కుమార్ , శ్రీధర్ రావు , కే శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వైకుంఠధాముని దర్శనం..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 10 (అక్షరంన్యూస్)**
వైరా పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం శ్రీ హరి సుత అయ్యప్ప క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఐదు గంటలకు వైకుంఠ నాధుని ఉత్తర ద్వార దర్శనం కన్నుల పండుగగా భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి మేళతాళాలు భాజా భజంత్రీలు మధ్య రామాలయం నుంచి ఉత్తర దారం వైపు స్వామిని తీసుకొని వచ్చారు సరిగ్గా శుక్రవారం ఐదు గంటల సమయంలో స్వామి వారు వైకుంఠ రామునిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామ నామంతో రామాలయం పరిసర ప్రాంతాలు మారుమోగాయి. అందుకు అనుగుణంగా దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు విద్యుత్ దీపాలతో దీపాలంకరణ చేశారు. ఈ ఏకాదశి నాడే వైకుంఠంలోని విష్ణుమూర్తి వారు ఆంతరంగిక ద్వారాలు తెలుసుకున్నాయి కాబట్టి దీనికి వైకుంఠ ఏకాదశి అన్న పేరు స్థిరపడిందని అర్చకులు తెలిపారు అసలు ఏకాదశి అంటేనే హిందువులకు పరిమ పవిత్రమైన రోజు అని ఆచార్యులు వివరించారు. కోదండ రామాలయంలో మహిళా భక్తులచే విష్ణు సహస్రనామం నిర్వహించారు. అనంతరం భక్తులకు అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు.

## ఇరుముడి కార్యక్రమాలకు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావలి ఆచారి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి10/అక్షరం న్యూస్:**
-మండల పరిధిలో అయిజ మున్సిపాలిటీలో వెలసిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజులను దీక్షను ముగించుకొని శబరిమలకు వెళ్ళవలసిన స్వాములను దర్శించుకుని దీవెనలు పొందారు. అనంతరం శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావలి ఆచారి అయన పాల్గొన్నారు.

## ఎన్ .టీ.పి.సి. వైకుంఠపురం లోని శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర వారి ఆలయం లో వైభవంగా ఏకాదశి



**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వైకుంఠ ఏకదశిబాంధర్భంగా శుక్రవారం ఎన్టిపిసి వైకుంటపురం లోన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారు శేష పాన్పు పై నక్షత్ర హారతి లో స్వామి వారు భగవద్ బంధువులకు దర్శనం ఇవ్వడం అంగ రంగ వైభవంగా జరిగింది. ఇట్టి మహోత్సవం లో శ్రీమాన్ వంశీ కృష్ణమా చార్యులు, శ్రీమాన్ భరద్వాజ్ గార్లు , శ్రీమాన్ రాజనరేందర్ శర్మ గార్లు,మారుపాక శ్రీకాంత్ శర్మ , హరి హర దేవాలయం కమిటీ సభ్యులు,శ్రీ విష్ణు సహస్రనామ సమితి సభ్యులు మరియు భగవద్ బంధువులు పాల్గొని, అమ్మ వారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలి

### -దుద్దిల్ల శ్రీను బాబు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 10 అక్షరం న్యూస్:**
ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల శీను బాబు అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి దుద్దిల్ల శ్రీను బాబు అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సెంటినరీ కాలనీ లో శ్రీ కోదండ రామాలయం,శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో సాయిబాబాను దుద్దిల్ల శ్రీను బాబు దర్శించుకున్నారు.ఆలయంలో ఉన్నటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించుకుంటు ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజల%శీ%దరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, ఆరేలి కొమురయ్య గౌడ్, గంట వెంకట రమణారెడ్డి కాటం సత్యం, ముత్యాల శ్రీనివాస్ వనం రామచంద్రరావు ఉడుత శంకర్ యాదవ్ రామ్ నారాయణ బంకు మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్స్ కు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### వేల్పుల కుమారస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు.



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపివ్వడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గౌరవ మాక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారికి వినతి పత్రం అందజేశారు.అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ పిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 రూపాయలు ప్రకటించాలి అని అన్నారు. ఈరోజు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆ హామీ ఇచ్చిన విధంగా 18 వేల రూపాయలు ప్రకటన చేసే విధంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని, సమ్మె హామీలు అమలు చేయాలని, సౌకర్యాలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ సర్వే బిల్లులు చెల్లించాలని, అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు మహిళలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. గత ప్రభుత్వాలు ఆశ వర్కర్లను విస్మరించిందని ఈ ప్రభుత్వమైన ఆశ వర్కర్ల శ్రమను గుర్తించాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18000 వేలు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ వివిధ పీహెచ్సీల నుండి ఆశ వర్కర్లు పుష్పలత, రాజ కుమారి, పద్మ, సృజన,శ్రీలత,సావిత్రి, రాధ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని లో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

### పెద్దపల్లి ఎంపీ పాస్ పోర్ట్ ఖనిలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయండి.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్ జి గారికి లేఖ ద్వారా కోరామని ఒక ప్రకటన లో తెలిపారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ మరియు ప్రపంచీకరణ విస్తరించినందున పాస్‌పోర్ట్‌లు మరియు సంబంధిత సేవలకు డిమాండ్ పెరిగిందని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి, పాస్‌పోర్ట్ సేవలను మెరుగుపరచడంపై దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం మే 2010లో పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్ట్ (పి.ఎస్.పి ) ని ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పి.పి.పి) మోడ్ లో అభివృద్ధి చేయబడిన ఈ ప్రాజెక్ట్, పాస్‌పోర్ట్ మరియు సంబంధిత సేవల డెలివరీ కోసం సరళమైన, సమర్థవంతమైన మరియు పారదర్శక విధానాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు.

ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాల జాబితా
దేశంలో మొత్తం 37 పాస్‌పోర్ట్ కార్యాలయాలు ఉన్నాయని, పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్ట్‌లో భాగంగా దేశంలో ప్రారంభించబడిన 93 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలకు (పి.ఎస్.కే) ఈ కార్యాలయాలకు అదనమని ఆయన తెలిపారు. దేశంలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాలు (ఆర్.పి.ఓ) దేశంలోని ప్రతి మూలలో ఉన్నా, కొన్ని ప్రధాన కేంద్రాలలో లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని దాని పొరుగు ప్రాంతాలలో గణనీయమైన జనాభా ఉందని , వారు ఉపాధి మరియు చదువు, వ్యాపారం, ఇతర ప్రయోజనాల కోసం తరచుగా గల్ఫ్ తో పాటు ఇతర దేశాలకు కూడా వెళ్తారని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫలితంగా, పాస్‌పోర్ట్ సేవలను కోరుకునే వ్యక్తులు కరీంనగర్, నిజామాబాద్, హైద్రాబాద్ లాంటి దూరం ప్రయాణించ వలసి వస్తుందని, దీని వల్ల పాస్ పోర్ట్ కావాల్సిన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.
పెద్దపల్లి జిల్లాలోనే ప్రాంతీయ ప్రత్యేక పాస్‌పోర్ట్ కార్యాలయం లేకపోవడం వల పౌరులకు అనేక సవాళ్లను ఎదురుకుంటున్నారని , సకాలంలో మరియు అవసరమైన పాస్‌పోర్ట్-సంబంధిత సేవలకు వారి ప్రాధాన్యతను అడ్డుకుంటుందన్నారు.

గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న భారాలు గణనీయంగా తగ్గుతాయన్నారు.
పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను క్రమబద్ధీకరించవచ్చు మరియు వారు ప్రస్తుతం పడుతున్న కష్టాలను తగ్గించవచ్చన్నారు. గోదావరిఖనిలో పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రభుత్వ కీలకమైన సేవలకు అందుబాటులోకి వస్తుందన్నారు.

ఈ విషయంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మరియు స్థానిక పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి కూడా శ్రద్ధ వహించి ప్రజల అవసరాలను గుర్తించి పరిశీలన చేయాలని, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం గోదావరిఖని వాసులకు సులభతరమైన పరిపాలనా ప్రక్రియలను చేయడానికి ఒక అద్భుతమైన ముందడుగు పడుతుందన్నారు. కేంద్ర మంత్రి మరియు ఎంపీ వంశీ ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటారని మరియు అందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆయన పంపిన లేఖలో కోరామని దినేష్ తెలిపారు

## గొల్లపూడి వృద్ధాశ్రమల్లో అన్నదానం..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 10 (అక్షరంన్యూస్)**
వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెంట్యాల భాస్కరరావు అల్లు దేవబత్తిని కృష్ణ చైతన్య (యూఎస్ఏ) పుట్టినరోజు సందర్భంగా వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ చెరుకూరు శ్రీనివాసరావు చింతోజు నాగేశ్వరరావు తాటికొండ రాము ఏడు నూతల బుచ్చి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెళ్ళ ఆధ్య జన్మదిన వేడుకలు..

### ప్రాథమిక పాఠశాలలో పదివేల విలువచేసే కుర్చీలు వితరణ..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ , జనవరి 10 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మారెళ్ళ శ్రీహర్ష, సౌమ్య దంపతుల కుమార్తె ఆధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 10,000 విలువ చేసే కుర్చీలను అందించారు. వీటిని గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత చేతుల మీదుగా పాఠశాలలో ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మోహన్ రావు, మారెళ్ళ, దొడ్డ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిత్తారి సింహాద్రి కి పితృవియోగం ...

### భౌతిక కాయానికి నివాళులర్పించి, అంత్యక్రియలలో పాల్గొన్న.. మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరంన్యూస్)**
అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తండ్రిగారైన చిత్తారు హుస్సేన్ గారు అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికకాయాన్ని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవఅధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పి%శీ% చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్న తండ్రి లేని లోటు ఏ కుమారుడికైనా తీవ్ర దిగ్భ్రాంతికల విషయమని, లోటును ఎవరు పూడ్చలేరని కానీ కాల నిర్ణయానికి ఎవరు అతీతులు కాదని, ధైర్యంగా ఉండాలని సింహాద్రి యాదవ్, చిత్తారి విశ్వనాథ%శీ% ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న కనక బండి విజయలక్ష్మి పద్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, పగడాల నాగరాజు, బమ్మిడి శ్రీను పొదిలి సతీష్ వాగదాని పుల్లారావు, మొరి మేకల కోటయ్య సత్తి వెంకన్న మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు, బండారు ప్రభాకర్, ఫంకు మురళి, బొల్లి సైదులు పల్లెబోయిన పుల్లారావు, తెల్లబోయిన రమణ పుచ్చకాయల వెంకటేశ్వర్లు పుచ్చకాయల కృష్ణ, పుచ్చకాయల వీరభద్రం, కొప్పుల నర్సింగరావు చింతలచెరువు కోటేశ్వరరావు, ఎర్రబోయిన చిన్న వెంకటయ్య వాగదాని రామాంజనేయులు, యాదవ సంఘం ముఖ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు...



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 10 (అక్షరంన్యూస్)**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం దిద్దిపూడి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ బానోతు చంద్రావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ మహిళలు దాగి ఉన్న ప్రతిభను ముగ్గులు పోటీలు వెలికి తీస్తాయని వారన్నారు. మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ముగ్గులు పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ చంద్రావతి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వైరా నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఉత్సాహంగా జరుపుకోవాలని ఆమె తెలిపారు.ఈ ముగ్గులు పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. ఈ పోటీలకు 65 మంది హాజరయ్యారు అనంతరం ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించిన మహిళలకు బహుమతులు అందజేశారు ఐదుగురుకు కన్సోలేషన్ బహుమతులను నిర్వాహకులు అందించారు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. ముగ్గుల పోటీలను జిఎస్టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు పరిశీలించారు. న్యాయ నిర్ణీత భారతి పోటీదారుల ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు చింతోజు సీత కన్యధారి హనుమాయమ్మ షేక్ లాల అహ్మద్ 15వ వార్డ్ కౌన్సిలర్ గుడిపూడి సురేష్ మాచర్ల నాగభూషణం ఎస్ వాసవి ఏడు నూతల బుచ్చి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

**సి.ఐ.బండారు కుమార్.**

**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 10/అక్షరం న్యూస్:-**
విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగా హన పెంచుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారు కుమార్ విద్యార్థులకు సూచించారు.రహదారి భద్రత జాతీయ మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ..మైనర్ బాలురు,బాలికలు వాహనాలు నడపడం చట్ట ప్రకారం నేరమని అన్నారు.మీ తల్లిదండ్రులు మీ కుటుంబంలోని బంధువులు,పెద్దవారు వాహనాలు నడిపేట ప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని,ఫోన్ మాట్లాడు తూ వాహనం నడప రాదని వారికి మీరు తెలి యజేయాలన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపేట ప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు.మద్యం సేవించి ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి



వాహనాలను నడిపి ప్రమాదాలను కొని కొని తెచ్చుకోవద్దని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోను బాధితునికి అందజేత...



పెద్దపల్లి జిల్లా / ముత్తారం/ జనవరి 10 (అక్షరం న్యూస్):ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భూషణవేణ దేవేందర్ స్మార్ట్ ఫోన్ సంవత్సరం క్రితం పోగా బాధితుడు మీసేవ లో సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో ఫిర్యాదు చేశాడు . బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసు శాఖ %జజు×=% పోర్టల్ సహాయంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసి శుక్రవారం రోజున ముత్తారం మండలం సబ్ ఇన్స్పెక్టర్ గోపతి నరేష్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో సెల్ ఫోన్ లు ఫోన్ పోయిన ,చోరీకి గురైన అవి మళ్లీ చేతికి తిరిగి వస్తుందన్న నమ్మకం ఉండేది కాదు అన్నారు. కానీ ఇప్పుడు పోలీసులు %జజు×=% టెక్నాలజీ సహాయంతో చోరీకి గురైన , పోయిన మొబైల్ ఫోన్ లు ఎక్కడ ఉన్నాయో ట్రాక్ చేసి బాధితులకు అందివ్వడం జరుగుతుందన్నారు. అలాగే మనిషి జీవితంలో మమేకమైన స్మార్ట్ ఫోన్ డబ్బు చెల్లింపులతో మొదలు విజ్ఞానం వినోదం ఉపాధి వరకు అనేక రకాలుగా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్న మొబైల్ ఫోన్ విషయంలో చాలా జాగ్రత్తగ ఉండాలని , మొబైల్ ఫోన్లు చోరీకి గురైన, పోగొట్టుకున్న వెంటనే మీ సేవలోని %జజు×=% వెబ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ఇసుక పాలసీపై ట్రాక్టర్ యజమానులకు తహసిల్దార్ సూచనలు...



పెద్దపల్లి జిల్లా / ముత్తారం/ జనవరి 10( అక్షరం న్యూస్): పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజున తహసిల్దార్ సుమన్ ఎస్సై గోపతి నరేష్ తో కలిసి ముత్తారం మండలంలోని ట్రాక్టర్ యజమానులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ నూతనంగా రూపొందించిన ఇసుక పాలసీ గురించి ట్రాక్టర్ యజమానులకు వివరిస్తూ మండలంలోని ఇసుక రీచ్ ల నుండి తేదీ 16 .01. 2025 నుండి ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు స్థానిక అవసరాలకు ఇసుకను నిర్ణీత సమయాలలో మాత్రమే ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేయాలని వినియోగదారుల నుండి ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తెలిపారు.

## కొత్వాల్ గూడలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 10/ అక్షరం న్యూస్:
బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థలో సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ కొత్వాల్ గూడలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ పనులను కార్పోరేషన్ కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో సాలీడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రిసోర్స్ పార్క్ ను కొత్వాల్ గూడలో నిర్మిస్తున్న నేపథ్యంలో ప్రయాణాలు నిర్వహించే క్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డును నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ ఆర్.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి అధికారులతో సమీక్ష

**కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**




రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 10/ అక్షరం న్యూస్:
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్లో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర స్పష్టం చేశారు. అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ కార్యాలయంలో కార్పోరేషన్ కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ట్రాడేలైసెన్స్ ల జారీ పై సమీక్షా, ఎల్ ఆర్ ఎస్ సర్వే, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలుపై సమీక్షా, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ వసూలు పై సమీక్షా, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడటంపై, నూతన పనులపై, వన మహోత్సవంలో గల టార్గెట్ ప్రకారము నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ, రాబోవు సంవత్సంలో నర్సరీల పెంపుపై, వివిధ వార్డులలో నూతన వైర్లు ఏర్పాటు, రిపైర్స్ పై సమీక్షా, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, యూసీఎస్ వివరములపై సమీక్షా, అకౌంట్ విభాగంలో బ్యాలెన్స్, చెల్లింపులు, ఇతర అంశాలపై సమీక్ష, మెప్మా ఆడిట్, స్ట్రీట్ వెండర్, బ్యాంక్ లింకేజ్, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్, వివిద టార్గెట్, నూతన సంఘాల ఏర్పాటుపై సమీక్ష చేపట్టడం జరిగిందన్నారు. అన్ని సమస్యలను అధికారులతో సమీక్ష నిర్వహించి సమన్వయం చేసుకొని చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదావరిలో ఏరు (రివర్ ఫెస్టివల్) కల్చరల్ ప్రోగ్రామ్స్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / జనవరి 10 /అక్షరం న్యూస్ :ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిలో ఏరు (రివర్ ఫెస్టివల్) కార్యక్రమంలో భాగంగా కల్చరల్ ప్రోగ్రామ్స్ వివిధ పాఠశాలల విద్యార్థినిలచే నిర్వహించడం జరిగిందని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి అన్నారు.శుక్రవారం నాడు రాత్రి గోదావరి పరిసరాలలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశానుసారం గోదావరి ఘాట్ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ మరియు గిరిజన వంటకాలు, గిరిజన కళాఖండాలు భక్తులు కొనుగోలు చేసుకుని అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను తిలకించారు. ఈరోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఆశ్రమ బాలికల పాఠశాల భద్రాచలం, ఆశ్రమ బాలికల పాఠశాల రేగుబల్లి, ఆశ్రమ బాలికల పాఠశాల రామచంద్రన్న పేట, కొండలరావు అభినయ నాట్య బృందం, నాట్య కళాకారుని వరలక్ష్మి శిష్య బృందం, విజయలక్ష్మి నాట్య శిశు బృందం, శ్రీ వనం శ్రీముఖి కృష్ణ శబ్దం బాలికలు నటించిన నాట్యాలను చూపరులకు ఎంతో ఆకట్టుకున్నాయని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు కూడా ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులతో కలిసి తిలకించార ని 8వ తారీఖు నుండి ప్రారంభమైన ఈ కల్చరల్ ప్రోగ్రామ్స్ మూడు రోజులపాటు జరిగాయని, నేటితో ముగియనున్నట్లు ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి ఓ అశోక్ కుమార్, విజయం ఇంచార్జ్ వీరస్వామి, వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల హామీలను అమలు చెయ్యాలి

**ధర్నా నిర్వహించిన సిఐటియు భద్రాచలం డివిజన్ కమిటీ**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 10/ అక్షరం న్యూస్ : ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని స భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సిఐటియు భద్రాచలం డివిజన్ కమిటీ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భద్రాచలం నియోజకవర్గం ఆశా వర్కర్లు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే తో ఫోన్లో మాట్లాడి వారి సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని హామీ తీసుకొని ఎమ్మెల్యే పి ఎ కి మెమోరాండం అందించారు అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాపురం వర్కర్ల తో వెట్టి చాకిరి చేపిస్తున్నారని ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు మరియు 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ హామీని నేటికి అమలు చేయలేదని ఈ సంవత్సర కాలంలో ఆశా వర్కర్లు మండల జిల్లా రాష్ట్రస్థాయిలో అనేకమంది అధికారులను ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి వారి సమస్యలను వెలుగుచ్చారని నేటికీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు తదితర సమస్యల పైన ఖచ్చితమైన నిర్ణయం చేయలేదని వచ్చే ఫిబ్రవరి మాసంలో జరిగే అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే కూడా ఒత్తిడి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు లేకుంటే రానున్న కాలంలో ఆశ వర్కర్ల సమస్యపై సిఐటియు ఉధృతమైన పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. సిపిఎం సిఐటియు నాయకులు గడ్డం స్వామి, వై వి రామారావు ఆశ నాయకులు, శిరోమణి, చంద్రకళ, చిన్నక్క, భాగ్య, సుజాత, విజయలక్ష్మి, సుజాత, హైమా, చెల్లెమ్మ, అన్నపూర్ణ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ఆశావర్కర్లకు18వేలవేతనాన్నిప్రకటించాలి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 10/అక్షరంన్యూస్:గ్రామాలలో ఆశా కార్యకర్తల చేత వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం పె రుగుతున్న ధరలకు అనుగుణంగా శ్రమకు తగిన కనీస వేతనం 18వేలు ప్రకటించాల ని ఆశ వర్కర్లు ప్రభుత్వానికి డిమాండ్ చే శారు శుక్రవారం ఎల్లారెడ్డి లింగంపేట్ నాగి రెడ్డిపేట్ తాడ్వాయి మండలాలకు చెందిన ఆశవర్కల్లు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ర్యాలీగా వచ్చి స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేనందు న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురు మ సాయిబాబాకు వినతి పత్రాన్ని అందజే శారు వినతి పత్రాన్ని అందుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్క రించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చా రు.ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మం జుల లావణ్య సిద్ధల అనిత గంగమణి ల లిత సుజాత శోభ సంధ్య సవిత తదితరు లు పాల్గొన్నారు

## గెలుపోటములు ముఖ్యం కాదు - క్రీడా స్ఫూర్తితో ఆడాలి

**ఎల్లారెడ్డి డిఎస్ పి : శ్రీనివాసులు**



కామారెడ్డి జిల్లా /ఎల్లారెడ్డి/ జనవరి10/ అక్షరంన్యూస్:క్రీడల్లో గెలుపోటములు ము ఖ్యం కాదని క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఎల్లా రెడ్డి డిఎస్ పి శ్రీనివాసులు అన్నారు శు క్రవా రం జీవధాన్ హై స్కూల్ లో స్పోర్ట్స్ డే లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆ యన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీల ను ప్రారంభించారు ఈసందర్భంగామాట్లా డు తూ విద్యార్థి దశ నుండి క్రీడల్లో పాల్గొన డం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మాన సిక వికాసం సిద్ధిస్తుందని అన్నారు పోలీసు శాఖలో 9 నెలల ట్రైనింగ్ తీసుకున్న పోలీ సులలాగే విద్యార్థులు చాలాచక్కగా మార్స్ట్ ఫాస్ట్ ను చేపట్టినట్లు కొనియాడారు తాను కూడా స్పోర్ట్స్ మెన్ నని ఇంటర్ యూనివ ర్సిటీలో క్రీడల్లో పాల్గొన్నానని దానివల్ల త నకు ఎంతో ఉపయోగం కలిగిందని అన్నా రు స్పోర్ట్స్ లో ఆసక్తి చూపేవారు చదువు పట్ల శ్రద్ధ వహించరనే తప్పుడుఅభిప్రాయం ఉందని అన్నారు అనంతరం డి ఎస్ పి నీ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమం లో జీవధాన్ హై స్కూల్ ప్రిన్సిపల్ బాబు వై స్ ప్రిన్సిపల్ జోబిష్ అధ్యాపక బృందం సి బ్బందితదితరులు విద్యార్థులుపాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులు



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (అక్షరంన్యూస్)
తిరుమల: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అభిషేక సేవ అనంతరం ఉదయం 3.45 గంటల నుంచే అధికారులు దర్శనాలకు అనుమతించారు. ప్రొటోకాల్ ప్రముఖులకు అనుకున్న సమయం కంటే ముందే దర్శనం కల్పించారు. శుక్రవారం తెల్లవారుజామునే పలువురు ప్రముఖులు శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన కుటుంబంతో కలిసి దర్శనం చేసుకున్నారు.ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏపీ మంత్రులు వంగలపూడి అనిత, పార్థసారథి, సవిత, నిమ్మల రామానాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక గురువు రాందేవ్ బాబా వెంకన్న దర్శనానికి వచ్చారు. నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ సతీమణి వసుంధర, సుహాసిని తదితరులు ఉత్తర ద్వారం నుంచి శ్రీవారిని దర్శించుకున్నారు .

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య**




భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం, జనవరి 10 /అక్షరం న్యూస్:
రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారుఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం..





- ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం తిలకించి తరించిన భక్తజనం.
- వైకుంఠ రామునిగా భక్తులకు అనుగ్రహం.
- రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 10/ అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఎఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు.

గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చకులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వేచాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమంత్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.

### వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ మద్యం కేసులో తప్పించుకు తిరుగుతున్నా అంతర్రాష్ట్ర నిందితుడు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 /అక్షరం న్యూస్

అక్రమ మద్యం కేసులో తప్పించుకు తిరుగుతూన్న అంతరాష్ట్ర నిందితున్ని జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు గోవాలో అరెస్టు చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు మీడియాకు వివరాలు వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ధార్ జిల్లాకు చెందిన హరీఫ్ ఖాన్ అంతరాష్ట్ర స్థాయిలో మద్యం స్మగ్లింగ్ చేస్తాడని తెలిపారు. ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా అక్రమంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలో మద్యం అమ్మకాలు చేస్తున్నారని వివరించారు. మద్యం స్మగ్లర్ అరిఫ్ ఖాన్ పై జహీరాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో 2014-15 సంవత్సరంలో కేసులో నమోదు కావడం జరిగిందన్నారు.ఐదు సంవత్సరాలుగా నాన్ బెయిలబుల్ వారెంట్ జారి కావడం జరిగిందని అయినా కూడా నిందితుడు కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న హరీఫ్ ను అరెస్టు చేసేందుకు రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ ఏర్పాటు చేశారన్నారు. అంతర్రాష్ట్ర మద్యం స్మగ్లర్ను పట్టుకునేందుకు జహీరాబాద్ ఎక్సైజ్ శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐలు రమేష్, హనుమంతులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారన్నారు. నమ్మదగ సమాచారం మేరకు అంతరాష్ట్ర మద్యం స్మగ్లర్ గోవలో ఉన్నట్టు తెలుసుకొని ప్రత్యేక బృందలుగా అక్కడికి వెళ్లి అరెస్టు చేసిందన్నారు. గురువారం అంతరాష్ట్ర మద్యం స్మగ్లర్లు జహీరాబాద్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా రిమాండ్ కు తరలించారని తెలిపారు.

## విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



సంగారెడ్డి / జహీరాబాద్ /ఝరాసంగం / జనవరి 10 /అక్షరం న్యూస్

విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల విద్యార్థులు ఆటపాటలు కోలాటలు నృత్యాలతో రంగు రంగుల ముగ్గుల అలంకరణతో మరియు విద్యార్థులు పాఠశాల ఆట మైదానంలో గాలిపటాలు ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి నాగన్న సార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శ్వేత ఉపాధ్యాయులు బి సాయి కుమార్ జి మల్లయ్య రోజా స్రవంతి నాగలక్ష్మి విద్యారాన్ని లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## జహీరాబాద్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 /అక్షరం న్యూస్

జహిరాబాద్ టౌన్: జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఎ సాయి చరణ్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఎఎంసి డైరెక్టర్లు కండెం సుజాత, శేఖర్, వంశీ,జాపార్, కిషన్ రాథొడ్,మల్లరేడ్డి,రైకోడ్ నర్సింహులు ,శంకర్ పటేల్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎ సాయి చరణ్ మాట్లాడుతూ రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, దళారులను ఆశ్రయించి మొసపోవద్దని ప్రభుత్వ మద్దతు ధర కు మార్కెట్ లో కోనుగోలు చెస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్వర్ పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, వీర్ శేట్టి, అశోక్,ఎడిఎ బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఉగ్గేల్లి రాములు, ఖాజా మీయ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్

స్థానిక యం ఆర్ హెచ్ ఎస్ గ్రౌండ్ గార్డెన్ నగర్ అల్లిపూర్ జహీరాబాద్ లో రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ 11 జనవరి న ప్రారంభించి 15 జనవరి 2025 వరకు ఐదు రోజుల పాటు క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇజ్రాయిల్ బాబి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిబి గార్డెన్ డే అండ్ నైట్ షార్ట్ బౌండరి క్రికెట్ టోర్నమెంట్ లో నియోజకవర్గ గ్రామాల క్రైస్తవ యువత క్రికెట్ జట్లు పాల్గొంటాయని తెలిపారు., ఈ టోర్నమెంట్ లో 32 టీంలు పోటీ పడ్తున్నట్టు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు పురస్కారంగా 55,555 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 33,333 రూపాయలు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 3,333 రూపాయలతో పాటు మెమెంటో బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు ఇజ్రాయిల్ బాబి తో పాటు సభ్యులు జోన నరేష్, ఎ. ప్రవీణ్, లావన్, వింకుల్,నాతాన్,పవన్, ప్రవీణ్ జోన్స్, నవీన్ చింటూ, స్వరాజ్, బాబీ, కే. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలలో ముందస్తు సంక్రాంతివేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 10/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని 5వ వార్డులోని గండిమాసానిపేట్ పా ఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శుక్రవారం పాఠశా ల ఆవరణలో విద్యార్థినులతో ముగ్గులు వే యించి విద్యార్థులతో గాలిపటాలను ఎగురవేసారుఈకార్యక్రమాన్ని తిలకించిన వి ద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపా రు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు రేణుక సహచర ఉపాధ్యా యుడు వెంకటయ్య పాఠశాలకు చెందిన విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పా ల్గొన్నారు.

## జహిరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశంలో చైర్మన్ ఎ సాయి చరణ్



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్

జహిరాబాద్ టౌన్: జహిరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం చైర్మన్ ఎ సాయి చరణ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన తీర్మానాలు అంశాలను ప్రవేశపెట్టారు. మార్కెట్ కమిటీ లో ఉన్న పండ్ల దుకాణాల సముదాయాన్ని కిరాయికి ఇచ్చుటకు తీర్మానించారు. ఈ అంశాలను డైరెక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ఎఎంసి డైరెక్టర్లు కండెం సుజాత, శేఖర్, వంశీ రాజ్, శంకర్ పటేల్ , కిషన్ రాథొడ్, జాపార్,మల్ రెడ్డి, రాయి కోడ్ నర్సింహులు ,మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా - కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 10/ అక్షరం న్యూస్:

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్ అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు శివపురికాలనీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో మునిసిపాలిటీ జనరల్ ఫండ్ తో సీసీ రోడ్డు వేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్ మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలికసదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి చొరవ

**బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 10/ అక్షరం న్యూస్:
మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మణికొండ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిదిలోని మంచినీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను కోరారు. శుక్రవారం సీతారాం ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసికట్టుగా ఖైరతాబాద్ వద్ద గల జలమండలి కార్యాలయానికి వెళ్లి మంచినీటికి సంబంధించిన ప్రజా సమస్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజల అవసరం మేరకు మంచినీటి సరఫరా లేదనీ వారు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్య పరిష్కారం, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి తట్టుకొని, పరిస్థితికి తగ్గట్టు నీటి సరఫరా ట్యాంకర్ లను ఏర్పాటు చేసుకోవాలని, ఖిజ్రా కాలనీ, గోల్కొండ హిల్స్, నెక్నంపూర్, నెమలి నగర్ తది తర ప్రాంతాలలో నీటి సరఫరా పైప్ లైన్లు పూర్తిగా ఏర్పాటు చేయాలని, అల్కాపుర్ స్పోర్ట్స్ పార్క్ లో గల 2.5 ఎంఎల్.డి, కృష్ణా రెడ్డి నగర్ 0.5 ఎంఎల్.డి సామర్థ్యం గల రిజర్వాయర్ లు నిరూపయోగంగా ఉన్నాయని, సామర్థ్యం మేర నీటి సరఫరా జరుగడం లేదనీ అన్నారు. నెమలి నగర్ లో రిజర్వాయర్ కట్టడానికి స్థలం ఉన్నను కట్టలేదని తెలిపారు. ప్రజల వద్ద నుండి డ్రైనేజీ సిస్తు వసులు చేయడం మాత్రమే జలమందలికి తెలుసని అందుకు తగ్గట్టు ప్రజా సౌకర్యార్థం పనులు జరపకుండా మున్సిపాలిటీ వారిపై నెట్టడం, పై విషయాలన్నీ జలమండలి అధికారి మయాంక్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈ.డి) దృష్టికి తీసుకెళ్ళడం, ప్రజా సౌకర్యార్థం పనులు మెరుగు పరచాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, ఉపేందర్నాథ్ రెడ్డి, గుట్టమీధి నరేందర్, ఏర్పుల శ్రీకాంత్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బొమ్ము , ఆరీఫ్ మొహమ్మద్, అష్ఫాక్ అలి, ధర్మపురి సుమనళిని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు




సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 10 / అక్షరం న్యూస్
జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోని టీ. జి. ఎస్. డబ్ల్యూ. ఆర్. ఎస్ గురుకుల బాలికల పాఠశాలలో ప్రముఖ సేవకుమార్ చే మోటివేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పారిశ్రామిక వేత్త, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. వసతి గృహంలో ఉన్న పలు సమస్యలను తీర్చాలని ప్రముఖుల దృష్టికి ఉపాధ్యాయ బృందం తీసుకువచ్చారు. స్పందించిన ప్రసాద్ రెడ్డి తక్షణమే రూ. లక్ష ఆర్థిక సహాయం అందించారు.

# మణికొండలో అక్రమ నిర్మాణాలపై పంజా విసిరిన హైడ్రా అధికారులు



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 10/ అక్షరం న్యూస్:
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలపై పంజా విసిరారు. మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ లోని పెద్ద చెరువులో నిర్మించిన విల్లాలను హైడ్రా అధికారులు కూల్చారు. పెద్ద చెరువులోని ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్ల లో వెలిసిన విల్లాల అనుమతులు రద్దు చేసినా నిర్మాణాలను కమిషనర్ ఏవీ రంగనాథ్ మండిపడ్డారు. ఈ మేరకు గురువారం క్షేత్ర స్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో వున్నాయని, గతంలో కొన్నిటిని కూల్చినట్లు ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు వివరించినా నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ, ఇరిగేషన్ నోటీసులు పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగడంపై కూల్చివేతలకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెండు విల్లాలకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు వుండడంతో కోర్టుకు సమాచారం యిచ్చి కూల్చివేతలకు హైడ్రా చర్యలు చేపట్టారు. మొత్తం 13 విల్లాలు కాగా.. ఒక్కొక్కటి 400 గల విస్తీర్ణంలో ఒన్ ప్లస్ 2 గా నిర్మించడం జరిగిందన్నారు. దీంతో కూల్చివేతలు చేపట్టినట్లు వివరించారు. కూల్చివేతల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# గాయాలకు గురైన సెంట్రింగ్ కార్మికులకు రూ.10 లక్షల నష్ట పరిహారంచెల్లించాలి



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 10/ అక్షరం న్యూస్: బండ్లగూడ జాగీర్ నిర్మాణ సంస్థలో గాయపడ్డ కార్మికులు తీవ్రంగా గాయపడటానికి కారణంగా యాజమాన్యమే కారణమని, నిర్మాణ సంస్థను కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య డిమాండ్ చేశారు. గాయపడిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఓ భారీ భవనంలో సెంట్రింగ్ కుప్పకూలి కార్మికులకు తీవ్ర గాయాలు అయిన ఘటన స్థలాన్ని సిపిఐ గండిపేట మండల కార్యదర్శి పి స్వామి ఆధ్వర్యంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ కన్వీనర్ పుస్తకాలు నర్సింగ్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్మాణంలో సేఫ్టీ మెజర్మెంట్ చూసుకోకుండా, సరైన ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం వలన ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు రక్షణ కల్పించడంలో, సరైన ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం వలన నిర్మాణ సంస్థలో ప్రమాదం జరిగిందని వివరించారు. దీనికి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించి గాయపడిన కార్మికులకు రూ. 10 లక్షల నష్టపరిహారం చెల్లించడంతోపాటు పూర్తి వైద్యాన్ని యాజమాన్యమే భరించాలని అన్నారు. వలస కార్మికుల చట్టాన్ని కూడా అమలు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మున్సిపల్, అధికారులు లేబర్ అధికారులు సరైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలపై గండిపేట, రాజేంద్రనగర్ మండలాల్లో అన్ని నిర్మాణ సంస్థలో కార్మికుల సమస్యలను పరిశీలించి ఆందోళన చేపడుతామని అన్నారు. కార్మికుల హక్కుల రక్షణకు కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీ కార్మిక సంఘం అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మండల కార్యదర్శి బాబు రావు, సీనియర్ నాయకులు సత్తయ్య, ఏఐటీయూసీ మండల నాయకులు డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జెవిఆర్ఓసి మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్న రాజేశ్వరరావు ను సత్కరించిన వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 10 / అక్షరం న్యూస్ - కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జేవిఆర్ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో జెవిఆర్ఓసి మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్న రాజేశ్వరరావు ను సత్కరించడం జరిగింది వారు మాట్లాడుతూ జేవిఆర్ఓసి సేఫ్టీ మరియు ప్రొడక్షన్ మీ ఆధ్వర్యంలో ఇంకా పెరగాలని కార్మికుల సంక్షేమం చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు బ్రాంచ్ సెక్రటరీ ఎర్ర బట్టి విక్రమార్క సీనియర్ నాయకులు చెన్నకేశవరావు బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసార్ల సమ్మయ్య,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి,కిషన్ రావు,మురళి కృష్ణ,రఫి దావుద్, కొమరయ్య,రాజేందర్, శ్రీకాంత్,మోహిన్, కల్వల శ్రీను,సత్యనారాయణ, వెంకటస్వామి,కట్ల కృష్ణ, షరీఫ్, రమేష్, పోశం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట అంగన్వాడీ కేంద్రం లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 10 (అక్షరం న్యూస్ )
చొప్పదండి మండలం లోని రాగంపేట అంగన్వాడీ కేంద్రం, పాఠశాలలో ముందస్తు సంక్రాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ పిల్లలకు, ప్రాథమిక పాఠశాల పిల్లలకు బహుమతులను ధాత బొడ్ల రాములు అందించారు.
ఇందులో ఇరవై ఐదు మంది పిల్లలు పాల్గొన్నారు. ఇరవై ఐదు మంది పిల్లలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్ర రవీందర్ , అంగన్వాడీ టీచర్ సరోజ, ఉపాధ్యాయులు విజయక్ష్మి, శశికల , మాజీ వార్డ్ సభ్యులు మహేశ్వరి, ఉపాధ్యాయులు శంకరయ్య, సాయన్న, కనకయ్య ఆయాలు నజ్మా, కళవ్వ లు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**కాంగ్రెస్ అసెంబ్లి కన్వీనర్ జే.బి.శౌరి ...**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 10 / అక్షరం న్యూస్: -: క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బీ శౌరి అన్నారు. శుక్రవారం రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో ప్రారంభమైన గేట్ టూ గెదర్ లెజెండ్స్ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా జే.బీ శౌరి హాజరై పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచినా వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని,ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతీ సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. లెజెండ్స్ క్రికెట్ పోటీలు మొదటి సంవత్సరం విజయవంతం అయినా మాదిరిగానే ఈ రెండవ సీజన్ కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముందుగా టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించారు.మొదటి మ్యాచ్ కేజీఎఫ్ లెవెన్ జట్టుకి,లెవన్ బుల్లెట్స్ జట్ల మధ్య జరగగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లెవెన్ బుల్లెట్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 89 రన్స్ చేయగా కేజీఎఫ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 90 రన్స్ చేసి గెలుపొందారు. ఈకార్యక్రమంలో రాజేందర్ సేవా సంస్థ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్, దంత వైద్యులు కవిత, న్యూరో వైద్యులు మురళి,దేవర్ల లింగమూర్తి,జీవి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ నిర్వాహకులు ఘణచారి.సూర్యతేజ,ఘనపురం తివిక్రమ్,కనుకుంట్ల శ్రీను,దేవర్ల రాజులి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడి నియామకం

**అధ్యక్షుడిగా నియమితులైన శ్రీ రామోజు శ్రీనివాస్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 10(అక్షరం న్యూస్):
భీమదేవరపల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా వంగర గ్రామానికి చెందిన శ్రీ రామోజు శ్రీనివాస్ నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడి నియామకం చేపట్టినట్లు హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్, మండల నాయకులతో కలిసి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రాంతంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఇందులో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మాజీ మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ ఎదుట రైతుల ఆందోళన



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి- ఎల్లారెడ్డి/జనవరి 10/అక్షరం న్యూస్:కామారెడ్డి జి ల్లా తాడ్వాయి మండల రైతులు మాజీ ఎ మ్మెల్యే నల్లమడుగు సురేందర్ఆధ్వర్యంలో శుక్రవారంతాడ్వాయిమండల కేంద్రంనుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు15 కిలో మీటర్లు పాదయాత్రతో బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అంద జేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షలరుణమాఫీ చేస్తానని ప్రకటించి సంవత్సర కాలం దాటినా ఇప్పటి కీ 50 శాతం కూడా రైతు రుణమాఫీ జరగ లేదని రైతు భరోసా 15000 ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు రైతు భ రోసా డబ్బులురైతులకు అందలేదని అన్నా రు ప్రజలు రైతులువచ్చే స్థానిక సంస్థల ఎ న్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికిఎదురుచూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాలకు చెందిన రై తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# మూడు పంటల రైతు భరోసా తక్షణం విడుదల చేయాలి

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు,
- రాగంపేట తాజా మాజీ ఎంపిటిసి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి
- భూమిలేని కూలీలకు 12,000 చెల్లించాలి
- రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలి
- ప్రధాన మంత్రి పంటల భీమా పథకం అమలు చేయాలి
- మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి



చొప్పదండి /కరీంనగర్, జనవరి 10 (అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికి రైతులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయకపోవడం రైతులను దగా చేయడమేనని తక్షణం రైతులకు పెండింగ్ లో ఉన్న మూడు పంటల రైతు భరోసా ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలు చొప్పున తక్షణం విడుదల చేయాలని, నిరుపేద వ్యవసాయ కూలీలకు ఏటా 12000 రూపాయలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఈ సంక్రాంతికి ఖాతాల్లో జమ చేయాలని,

సమగ్ర పంటల బీమా పథకం తక్షణమే అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం బిజెపి కిసాన్ మోర్చా చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు తోట కోటేష్ ఆధ్వర్యంలో చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రైతుకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 64 లక్షల మంది స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకొని 60 శాతం మంది రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, తొట్ల తిరుపతి, బిజెపి పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల గట్టయ్య, చిల్ల శ్రవణ్, పట్టణ మండల రూరల్ యువమోర్చా అధ్యక్షులు చల్లా అనూష్, మొగిలి మహేష్, పెద్ది వీరేశం నాయకులు మొగిలి సారయ్య, బైరగోని కిట్టు గౌడ్, నాయకులు గుండేటి శివశంకర్, తాటికొండ కుమార్, సాదుల రమేష్, ముద్దం చందు, కార్తీక్, దామెర మధుసూదన రెడ్డి, గుంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్స్ ఇన్ అకాడేమిక్స్ శిక్షణ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ విద్యార్థులు

చొప్పదండి/ కరీంనగర్,జనవరి 10 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా తెలంగాణా గురుకుల సాంఘిక సంక్షేమ సైనిక్ బాలుర స్కూల్ రుక్మాపూర్, తెలంగాణా సాంఘిక గురుకుల సంక్షేమ గర్ల్స్ చింతకుంటలో రోబోటిక్స్ శిక్షణ విజయవంతంగా ముగిసింది.

కరీంనగర్ జిల్లా సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (రియా )" శిక్షణ కార్యక్రమం నేటి రోజున కరీంనగర్ జిల్లా తెలంగాణా సాంఘిక సంక్షేమ సైనిక్ స్కూల్ బాయ్స్, రుక్మాపూర్ టీఎస్ ఆర్ గర్ల్స్ చింతకుంట పాఠశాలల్లో విజయవంతంగా నిర్వహించారు . ఈ పాఠశాలల్లో మొత్తం 235 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేశారు. శిక్షణ తర్వాత విద్యార్థులు ఏడాది పొడవునా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లలో పాల్గొంటారు. దీనితో పాటు, వారు స్థానిక మరియు వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటారు. శిక్షణలో కరీంనగర్ జిల్లా




ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శిక్షకులుగా కీలక పాత్ర పోషించారు.

విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సిద్ధాంతాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రాక్టికల్ ప్రాజెక్టులపై పని చేయడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను, కొత్త ఆవిష్కరణల తత్వాన్ని పెంచుతుంది.

ఇప్పటివరకు 347 పాఠశాలలు మరియు 56,218 విద్యార్థులు %శ్రీ%రోబోటిక్స్ శిక్షణ పొందారు. తెలంగాణలో రోబోటిక్స్ విద్యకు మార్గదర్శకంగా నిలుస్తున్న సోహం అకాడమీ విద్యార్థుల అభివృద్ధికి నూతన అవకాశాలను అందిస్తోంది.

ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జీ.కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు ,మెంటర్ టీచర్ మహేష్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం తో ఇంట్లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

- తప్పిన పెను ప్రమాదం
- చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా
- వద్ద జరిగిన సంఘటన
- పూర్తిగ కూలిపోయిన గోడ

చొప్పదండి /కరీంనగర్,జనవరి 10 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో శుక్రవారం రోజున ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం తో ఇంట్లోకి ట్రాక్టర్ దూసుకెళ్ళింది.

సెల్ ఫోన్ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ, సెల్ ఫోన్ మాట్లాడుతుండటం వలన ట్రాక్టర్ అదుపుతప్పి చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో భూపాలపట్నం నుంచి చొప్పదండి అంబేద్కర్ చౌరస్తా కు వచ్చే రోడ్డులో అంబేద్కర్ చౌరస్తా కు సమీపంలో ఎడమ వైపున సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యం గా డ్రైవింగ్ చేయటం వలన ట్రాక్టర్ అదుపుతప్పి ఇంటి కంపౌండ్ గోడను డీకోట్టటం వలన ఆ గోడ కూలిపోయి ట్రాక్టర్ లోపలికి చొచ్చుకుని వెళ్లి ఇంటి గోడను డీకొట్టినది.

ఈ డీకొట్టడం వలన కంపౌండ్ గోడ పూర్తిగా కూలిపోయింది. అదేవిదంగా ఇంటి గోడ కూడా సగం వరకు కూలిపోయింది. అలాగే ట్రాక్టర్ గోడ ను డీకొని గోడ పగిలిన సమయం లో గోడ దగ్గర ఎవరూ లేకపోవడం తో పెను ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి ప్రమాదం జరిగిన వివరాలు తీసుకున్నారు. ప్రమాదం జరిగిన ఇంటి యజమానులు అయిన చిలుకూనూరి లక్ష్మీరాజాం ని అక్షరం ప్రతినిధి ప్రమాదం పై వివరణ అడగ్గా శుక్రవారం ఉదయం పది గంటల సమయం లో మేమందరం ఇంట్లో ఉండగా ఆకస్మాత్తుగా ఒక్కసారిగా తమ ఇంట్లోని గోడని ఏదో బలం గా డీకొట్టినట్టు పెద్ద శబ్దం వచ్చిందని, వెంటనే చూడగా ట్రాక్టర్కంపౌండ్ గోడను డీకోట్టి ఇంట్లోని గోడ లోపలికి ట్రాక్టర్ చొచ్చుకు రాకటం వలన కంపౌండ్ గోడ, ఇంటి గోడ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఆ సమయం లో ట్రాక్టర్ దూసుకువచ్చిన ప్రమాద ప్రదేశం లో ఎవరైనా వుంటే



ఇంకా పెద్ద ప్రమాదం జరిగేదని, కానీ అదృష్టవశాత్తు ఎవరం లేకపోవడం తో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నామని, కానీ తమ ఇంటి గోడ పూర్తిగా కూలిపోవటం వలన ఆ గోడను పునర్నిర్మించుకునేందుకు ట్రాక్టర్ యాజమాన్యం భాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈయొక్క సంఘటన జరిగిన తర్వాత విషయం తెలుసుకుని ఇంట్లోకి దూసుకువచ్చిన ట్రాక్టర్ సంఘటనను చుసేందుకు చాలా మంది ప్రజలు వచ్చినారు.



# గీర్వాణి పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 10 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారులు హరిదాసు, నాంచారమ్మ, అచ్చమైన నాగరికత సాంప్రదాయం ఉట్టిపడేలా పలు వేషధారణలతో, పలు సంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు . పతాంగిలు కూడా ఎగరవేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు,సిరిపురం శ్రీనివాస్,ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ హైమావతి ,సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాగంపేట, రెవెల్లి చెరువులో కరెంట్ మోటార్లు తీయాలి

- మోటార్లు తీయకపోతే మత్స సంపద ను నష్ట పోతాము
- చెరువులో రెండు లక్షల చేప పిల్లలు చనిపోయే ప్రమాదం వుంది
- మోటార్లు తీసి వేయాలని మత్స కార్మికులు ర్యాలీ, ఆందోళన
- తహసీల్దార్ కి వినతి పత్రం అందచేసిన మత్స కార్మికులు, రైతులు



చొప్పదండి /కరీంనగర్,జనవరి 10 (అక్షరం న్యూస్ )

రాగంపేట -రెవెల్లి చెరువులో రైతులు బిగించిన మోటార్ లని తొలగించాలని చొప్పదండి మండలం లోని రాగంపేట, రెవెల్లి, చిట్యాలపెల్లి రైతులు, మత్స కార్మికులు శుక్రవారం రోజున పెద్ద ఎత్తున ర్యాలీ గా ఆయా గ్రామాల నుంచి వచ్చి చొప్పదండి లో ధర్నా చేసి చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు, మత్స కార్మికులు మాట్లాడుతూ చెరువులో దేశాయిపేట గ్రామస్తులు 30 మోటార్లను బిగించటం వలన చెరువులోని నీటిని రామడుగు, లక్ష్మీపుర్, గుండి, వెంకట్రావ్ పల్లి గ్రామాల వరకు నీటిని తీసుకువెళ్తున్నారు. దీనివలన చెరువులో నీరు లభించక చెరువు ఆయకట్టు కింద వున్న 560 ఎకరాల భూములకు నీరు అందటం లేదని, చెరువులో వేసిన రెండు లక్షల చేప పిల్లలు నీరు లభించక చనిపోయే ప్రమాదం ఉందని అన్నారు. చెరువులో నీరు సరిపోక చేపలు ఎదగక చేపలు చనిపోతున్నాయని, ఇట్టి చేపల వృత్తిపై దాదాపు 600 కుటుంబాలు తమ జీవనోపాదిని కోల్పోతున్నామని అన్నారు. కావున చెరువులో భిగించిన మోటార్లను తీసివేయించాలని తహసీల్దార్ కి వినతిపత్రం అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో మామిడి రాజేశం, బాసరవేణి లక్ష్మి రాజం, కుందేళ్ల బాలకిషన్, మత్స కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ బీ అప్పాల సమ్మయ్య**





కరీంనగర్ చిగురుమామిడి జనవరి 10(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్ర వారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలు గాలిపటాలు ఎగురవేయడం. రంగురంగుల ముగ్గులు వేయడం. గొబ్బెమ్మలు, హరిదాసులు లాంటి వేషధారణలతో ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ.. అన్ని రకాల పంటలు ఇంటికి చేరుకున్నవేల రైతులు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు కాబట్టి మకర సంక్రాంతి అని సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ ఉపాధ్యాయులు మంజుల. శైలజ. సంధ్య. రమ్య. సమత. జరీనాబేగం. సనా ఆఫ్రీన్. సంగీతకుజూర్. జ్యోతిప్రవకుల్లు. సావిత్రి. చాందిని సుస్మిత మరియు తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609